# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 163 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 21 - జూన్- 2025


## 26న గోల్కొండ కోటలో బోనాలు ప్రారంభం



## ఇజ్రాయెల్ దెబ్బకు ఇరాన్‌లో సంక్షోభం

- ఇరాన్‌లో అంతర్గత, బాహ్య ఒత్తిళ్లు తీవ్రతరం
- దేశ బలహీనతను ఆసరాగా చేసుకుంటున్న మిలిటెంట్ గ్రూపులు
- ఇరాన్‌తో పాటు పాకిస్థాన్‌కు విస్తరిస్తున్న వేర్పాటువాద సెగ
- ఖమేనీ ప్రభుత్వానికి బలోచ్, కుర్దు మైనారిటీల నుంచి ముప్పు
- జైష్ అల్ అదిల్ వంటి సంస్థల
- కార్యకలాపాలతో ఇరు దేశాల్లో ఆందోళన
- ప్రాంతీయ అస్థిరతకు దారితీస్తున్న తాజా పరిణామాలు



ఇరాన్ ప్రస్తుతం పలు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఒకవైపు ఇజ్రాయెల్ నుంచి క్షిపణుల దాడులు, మిగతా..2లో

## ఘోర రోడ్డు ప్రమాదం- ఒకే గ్రామానికి చెందిన 9 మంది యువకులు మృతి!

- పశ్చిమ బెంగాల్?లో
- ఘోర రోడ్డు ప్రమాదం
- వివాహ వేడుకకు వెళ్లి వస్తున్న
- వారి కారును ఢీకొన్న ట్రక్కు
- స్పాట్?లోనే 9 మంది
- ఝార?ండ్ వాసులు మృతి



పశ్చిమ బెంగాల్?, ఝార?ండ్ సరిహద్దులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దీనితో కారులోని మిగతా..2లో

## ఆంగ్ల భాష నేర్చుకోవడం అవమానకరం
# కాదన్న రాహుల్ గాంధీ

- ప్రపంచంతో పోటీ పడాలంటే ఆంగ్లం తప్పనిసరి అని స్పష్టీకరణ
- విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని వెల్లడి
- పేద విద్యార్థుల ఉన్నతి బీజేపీ, ఆర్ఎస్ఎస్ లకు ఇష్టం లేదని విమర్శ
- మాతృభాషలతో పాటు ఆంగ్ల విద్య అవసరమని సూచన



ఢిల్లి :కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రపంచ వేదికపై పోటీ పడాలనుకునే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం ఎంతో కీలకమని, ఇది వారి సాధికారతకు చిహ్నమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ విధంగా స్పందించారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం సిగ్గుపడాల్సిన విషయం కాదని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, మెరుగైన ఉపాధి అవకాశాలను కూడా ఆంగ్ల భాష కల్పిస్తుందని ఆయన తెలిపారు. మాతృభాషకు ఎంత ప్రాధాన్యత ఉందో, ప్రస్తుత ప్రపంచంలో రాణించడానికి ఆంగ్లానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థికి మాతృభాషతో పాటు మిగతా..2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై
# 2016లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు

- కేసు కొట్టివేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పూర్తి
- ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం
- తీర్పును రిజర్వు చేస్తూ హైకోర్టు నిర్ణయం
- 2016లో సొసైటీకి చెందిన స్థలంలోకి కొందరు అక్రమంగా ప్రవేశించారని,



మిగతాది 2లో

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన ఒక కీలక కేసులో తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. 2016లో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది. రంగారెడ్డి జిల్లా గోపన్‌పల్లిలోని సర్వే నంబర్ 127లో ఉన్న 31 ఎకరాల భూమి హక్కుల

## కేటీఆర్, జగదీశ్‌రెడ్డి పిటిషన్‌పై
# హైకోర్టులో వాదనలు...




- కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలపై మేడిపల్లి పీఎస్ కేసు
- కొట్టివేయాలని హైకోర్టులో వారిద్దరి పిటిషన్
- ఫేక్ వీడియో ఆరోపణలపై తీన్మార్ మల్లన్న ఫిర్యాదు
- తప్పుడు సెక్షన్లని కేటీఆర్ తరపు లాయర్ వాదన
- విచారణ ఈ నెల 27కు వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిలపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఒక నకిలీ వీడియోను సృష్టించి, ప్రచారం చేశారంటూ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు. మిగతా..2లో

## బిహార్‌లో రూ.10,000 కోట్ల అభివృద్ధి పనులు
# ప్రారంభించిన ప్రధాని మోదీ

- రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్-ఆర్ జేడీలకు ఓట్లు వేయవద్దని ప్రధాని కోరారు.
- ఈ సందర్భంగా కాంగ్రెస్-ఆర్ జేడీ కూటమిపై విమర్శల వర్షం
- కాంగ్రెస్- ఆర్‌జేడీలకు 'అధికారం- కుటుంబ రాజకీయాలే ముఖ్యం
- బిహార్ కచ్చితంగా మేక్? ఇన్ ఇండియాకు కేంద్రంగా మారుతుంది."



ఢిల్లి : ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్?-ఆర్?జేడీ కూటమిపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శల వర్షం కురిపించారు. కాంగ్రెస్?-ఆర్?జేడీలు అధికారం కోసం, తమ సొంత కుటుంబాలను ప్రోత్స హించడంపైనే దృష్టి పెడతాయని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పని చేస్తుందని అన్నారు. బిహార్?లోని సివాన్?లో జరిగిన ర్యాలీలో ప్రసంగించిన ఆయన, రూ.10,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను అంకితం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిహార్?లో జంగిల్? రాజ్, గూండా రాజ్?? పాలన సాగించి, రాష్ట్రాన్ని దోచుకున్న కాంగ్రెస్-ఆర్?జేడీలకు ఓట్లు వేయవద్దని ప్రధాని కోరారు. "కాంగ్రెస్, ఆర్?జేడీలు బిహార్?కు పెట్టుబడులు తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కనుక వాళ్లు ఎప్పటికీ బిహారీల హృదయంలో స్థానం సంపాదించలేరు. నా బిహారీ సోదరులు, సోదరీమణులు అత్యంత క్లిష్టపరిస్థితుల్లోనూ కూడా పనిచేసి, తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తారు. వారు ఎప్పుడూ తమ ఆత్మగౌరవం విషయంలో రాజీపడరు. మిగతా..2లో

## యోగా డే కార్యక్రమాన్ని
# గ్రాండ్ సక్సెస్ చేద్దాం

"యోగాను నిత్యం ఆచరిద్దాం. మన జీవన విధానంలో అంతర్భాగంగా మార్చుకుందాం.

- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, రాష్ట్రవ్యాప్త వేడుకలకు పిలుపు
- విశాఖ ఆర్కే బీచ్‌లో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు హాజరు
- యోగాతో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవుతుందన్న చంద్రబాబు
- వాడవాడలా యోగా సాధనతో చరిత్ర సృష్టిద్దామని పిలుపు
- రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం"



మిగతాది 2లో

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో (జూన్ 21) జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా యోగా సాధనలో

## ఎమ్మెల్యేలు నాయిని, కడియం శ్రీహరిపై
## మంత్రి కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు





- భద్రకాళి ఆలయం ఎవరి జాగీరూ కాదన్న మంత్రి
- కడియం శ్రీహరి తన పదవికి ఎసరు పెడుతున్నారని సురేఖ ఆరోపణ
- గోదావరి పుష్కరాలకు కేంద్రం రూ.200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- కేంద్ర మంత్రులు చొరవ చూపకపోతే చరిత్రహీనులవుతారని సురేఖ వ్యాఖ్య

అమరావతి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం విలేకరులతో జరిపిన సమావేశంలో ఆమె పలు అంశాలపై ఘాటుగా స్పందించారు. భద్రకాళి ఆలయ వివాదం నుంచి మొదలుకొని, తన మంత్రి పదవిని లక్ష్యంగా చేసుకుని

## 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లో
# నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్...

- ఇరాన్‌లోని పలు సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ భారీ వైమానిక దాడులు
- అణు కార్యక్రమంతో సంబంధమున్న ఎస్పీఎన్‌డీ సంస్థ ప్రధాన లక్ష్యం
- 60కి పైగా యుద్ధ విమానాలతో క్షిపణి తయారీ కేంద్రాలపై బాంబుల వర్షం
- టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయం ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటన
- ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లో 639 మంది మృతి చెందినట్లు సమాచారం

### వందలమంది మృతి



ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం రాత్రి భీకర వైమానిక దాడులకు పాల్పడింది. 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లోని లక్ష్యాలపై నిప్పులు చెరిగింది. ముఖ్యంగా, ఇరాన్ అణు కార్యక్రమంతో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న డిఫెన్సివ్ ఇన్నోవేషన్ మిగతా..2లో

## ఎవరికోసమో తెలంగాణ
# హక్కులు వదులుకోం



2లో..

- కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.
- గతంలో ఏపీకి అన్ని హక్కులు రాసిచ్చారని ఆరోపించారు.
- కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని మండిపడ్డారు.
- తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీష్‌రావే అని ఆరోపించారు.

## వేదికపై కంటతడి పెట్టిన
# ద్రౌపది ముర్ము

- ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీని సందర్శించారు.
- వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్ఐఈపీవీడీని అభినందించారు.
- పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యానని చెప్పారు.



- వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు.

డెహ్రాడూన్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేదికపైనే భావోద్వేగానికి గురయ్యారు. కంట తడి పెట్టారు. రాష్ట్రపతి 67వ పుట్టినరోజు సందర్భంగా మిగతా..2లో

## కేటీఆర్, జగదీశ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు...

ఈ ఫిర్యాదు ఆధారంగా మేడిపల్లి పోలీసులు కేటీఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో జరిగిన విచారణలో కేటీఆర్, జగదీశ్ రెడ్డిల తరఫున న్యాయవాది రమణారావు తమ వాదనలు వినిపించారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు సరికాదని, అవి తప్పుగా నమోదు చేయబడ్డాయని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు పేర్కొన్న సెక్షన్లకు మద్దతుగా ఎలాంటి ఆధారాలు లేవని ఆయన వాదించారు. అనంతరం, ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న తీన్మార్ మల్లన్న తరఫు న్యాయవాది తమ వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన ఉన్నత న్యాయస్థానం, తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.

## వేదికపై కంటతడి పెట్టిన ద్రౌపది ముర్ము

డెహ్రాడూన్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు అంధ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ గీతాలు ఆలపించారు. ఈ క్రమంలోనే ద్రౌపది ముర్ము భావోద్వేగానికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఉత్తరాఖండ్‌లో మూడు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ డిసేబిలిటీ (ఎన్‌ఐఈపీవీడీ)ని సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, పిల్లలు ఎంతో అందంగా పాడుతుంటే భావోద్వేగానికి గురయ్యానని చెప్పారు.'కన్నీళ్లు ఆగలేదు. పిల్లలు చాలా చక్కగా పాడారు. ఇది వారి హృదయం లోతుల్లోంచి వచ్చిన పాట' అని అన్నారు. పుట్టుకతోనే వైకల్యంతో పుట్టిన వారిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, వారిలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు తీసుకువెళ్తే ఒకనాటికి ఖచ్చితంగా వారు సక్సెస్ అవుతారని రాష్ట్రపతి అన్నారు. వైకల్యంతో ఉన్న పిల్లల సాధికారత, సమాన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాల రూపకల్పన జరుగుతోందని చెప్పారు. వైకల్యంతో పుట్టిన పిల్లల సాధికారత కోసం పని చేస్తున్న ఎన్‌ఐఈపీవీడీని అభినందించారు. ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మీత్ సింగ్ (రిటైర్డ్), ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 60 యుద్ధ విమానాలతో ఇరాన్ లో నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్...

అండ్ రీసెర్చ్ సంస్థ (ఎస్పీఎన్‌డీ) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో దాదాపు 639 మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. ఇరు దేశాల మధ్య ఈ ఘర్షణ వాతావరణం రెండో వారంలోకి ప్రవేశించింది. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ మొదటి నుంచి వాదిస్తోంది. అయితే, తమ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని ఇరాన్ పునరుద్ఘాటిస్తోంది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ కూడా క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో, యూరోపియన్ దేశాలు దౌత్య మార్గాల ద్వారా ఇరాన్‌ను శాంతియుత చర్చలకు తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ విషయంలో తమ దేశం జోక్యంపై రెండు వారాల్లోగా నిర్ణయం తీసుకుంటామని సంకేతాలిచ్చారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) వెల్లడించిన వివరాల ప్రకారం, 60కి పైగా యుద్ధ విమానాలు, సుమారు 120 శక్తివంతమైన ఆయుధాలతో ఈ దాడులు జరిగాయి. టెహ్రాన్ పరిసర ప్రాంతాల్లోని పలు క్షిపణి తయారీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నారు. వీటిని ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన కీలక పారిశ్రామిక ప్రాంతాలుగా ఐడీఎఫ్ అభివర్ణించింది. క్షిపణి విడిభాగాలు, రాకెట్ ఇంజన్ల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ఉత్పత్తి కేంద్రాలపై దాడులు కేంద్రీకరించినట్లు తెలుస్తోంది. టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయ భవనాన్ని ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. "క్షిపణి విడిభాగాల ఉత్పత్తికి సంబంధించిన సైనిక పారిశ్రామిక ప్రాంతాలు, రాకెట్ ఇంజన్ల తయారీకి వాడే ముడిపదార్థాల ఉత్పత్తి కేంద్రాలపై దాడి చేశాం. ఇరాన్ అణ్వాయుధ ప్రాజెక్టును దెబ్బతీసే చర్యల్లో భాగంగా, టెహ్రాన్‌లోని ఎస్పీఎన్‌డీ ప్రధాన కార్యాలయ భవనంపై కూడా దాడి చేయడం జరిగింది" అని ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఎస్పీఎన్‌డీ సంస్థ ఇరాన్ సైనిక సామర్థ్యానికి అవసరమైన అధునాతన సాంకేతికతలు, ఆయుధాల పరిశోధన, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమ రూపశిల్పిగా పేరుగాంచిన ఫఖ్రి జాదే 2011లో ఈ సంస్థను స్థాపించారు. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం మరింతగా ముసురుకుంది.

## గోపన్‌పల్లి భూ వివాదం కేసు: సీఎం రేవంత్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

విషయమై ఎస్సీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి, రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డితో పాటు లక్ష్మయ్యలకు మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో, 2016లో సొసైటీకి చెందిన స్థలంలోకి కొందరు అక్రమంగా ప్రవేశించారని, అప్పట్లో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే ఇది జరిగిందని సొసైటీ ప్రతినిధి ఎన్. పెద్దిరాజు ఆరోపించారు. తనను అడ్డుకున్నప్పుడు కులం పేరుతో దూషించారని ఆయన గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రేవంత్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ రేవంత్ రెడ్డి 2020లో హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ఘటనా స్థలంలో రేవంత్ రెడ్డి లేరని, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అప్పటి ప్రభుత్వం ఈ కేసు బనాయించిందని కోర్టుకు తెలిపారు. మరోవైపు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ, ఫిర్యాదుదారుడైన పెద్దిరాజు 2014లోనే చందానగర్‌లో రేవంత్ రెడ్డిపై ఇలాంటిదే ఒక ఫిర్యాదు చేశారని, అయితే సరైన ఆధారాలు లేకపోవడంతో ఆ కేసును కోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. అనంతరం 2016లో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో పెద్దిరాజు మళ్లీ ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ కేసులో విచారించిన 8 మంది సాక్షుల వాంగ్మూలాల ప్రకారం కూడా రేవంత్ రెడ్డి సంఘటనా స్థలంలో లేరని వారు చెప్పిన విషయాన్ని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువర్గాల వాదనలు పూర్తి కావడంతో, హైకోర్టు ఈ పిటిషన్‌పై తన తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.

## బిహార్‌లో రూ.10,000 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రధాని మోదీ

కానీ కాంగ్రెస్?-ఆర్?జేడీలు బిహార్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయి. మీ కోసం, మీ పిల్లల ఉజ్వల భవిష్యత్? కోసం మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. సంపన్న బిహార్? వైపు ప్రయాణిస్తున్న మనల్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్న వారిని మైళ్ల దూరంలో ఉంచాలి. బిహార్ కచ్చితంగా? మేక్? ఇన్ ఇండియాకు కేంద్రంగా మారుతుంది."

– ప్రధాని మోదీ

ఎన్?డీఏ హయాంలోనే అభివృద్ధి!

ప్రధాని మోదీ ఎన్?డీఏ హయంలో బిహార్?లో చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. "ఎన్?డీఏ ప్రభుత్వంలో బిహార్?లో 1.5 కోట్లకు పైగా ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చింది. 1.5 కోట్ల ఇళ్లకు నీటి కనెక్షన్ అందించింది. రాష్ట్రంలో 45వేలకు పైగా కామన్? సర్వీస్ సెంటర్లను ప్రారంభించింది. బిహార్? పురోగతి కోసం, మనం ఈ వేగాన్ని నిరంతరం పెంచుకుంటూ పోవాలి. గత 10 ఏళ్లలో బిహార్?లో దాదాపు 55 వేల కి.మీ మేర గ్రామీణ రోడ్లు నిర్మించడం జరిగింది" అని మోదీ చెప్పారు.

## ఆంగ్ల భాష నేర్చుకోవడం అవమానకరం కాదన్న రాహుల్ గాంధీ

ఆంగ్లంలో కూడా తర్ఫీదు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో సమానత్వాన్ని సాధించడం ఆ రెండు సంస్థలకు ఇష్టం లేదని ఆయన ఆరోపించారు. అందుకే వారు విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని ప్రతి భాషకు దాని సొంత ఆత్మ, సంస్కృతి, జ్ఞాన సంపద ఉన్నాయని, వాటన్నింటినీ మనం గౌరవించాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే, అదే సమయంలో ప్రపంచంతో సమర్థవంతంగా పోటీ పడేందుకు వీలుగా ఆంగ్ల విద్యను కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ఒక కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని వ్యాఖ్యానించారు. మన దేశాన్ని, సంస్కృతిని, మతాన్ని అర్థం చేసుకోవడానికి ఏ పరాయి భాషా సరిపోదని, విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు.

## యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం

సరికొత్త రికార్డు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

**యోగా మన సంస్కృతి, మన ఆరోగ్యం**



యోగా మన ప్రాచీన సంస్కృతిలో భాగమని, అది మనకు లభించిన అమూల్యమైన సంపద అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గించడంలో యోగా పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. "యోగాను నిత్యం ఆచరిద్దాం. మన జీవన విధానంలో అంతర్భాగంగా మార్చుకుందాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నుంచే దీనికి నాంది పలుకుదాం" అని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి అన్నారు. యోగా సాధన ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. "ప్రధాని నరేంద్ర మోదీ గారి సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్ లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. అలాగే రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం" అని ఆయన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వారసత్వంగా మనకు అందిన ఈ యోగా విద్యను మనమంతా ఆచరించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# ఇజ్రాయెల్ దెబ్బకు ఇరాన్‌లో సంక్షోభం

మొదటి పేజి తరువాయి

మరోవైపు అమెరికా నుంచి పొంచి ఉన్న ముప్పు ఆందోళన కలిగిస్తుండగా, దేశంలోని వేర్పాటువాద శక్తులు కూడా బలపడుతున్నాయి. ఇరాన్ బలహీనపడుతోందన్న సంకేతాల నేపథ్యంలో, ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని ఇరాన్, పాకిస్థాన్‌లలోని మిలిటెంట్ గ్రూపులు ప్రయత్నిస్తున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. ఇరాన్‌లోని పరిణామాలు కేవలం ఆ దేశానికే పరిమితం కాకుండా, పొరుగున ఉన్న పాకిస్థాన్‌కు కూడా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఇరాన్ బలహీనపడితే, ఆ ప్రభావం తమ దేశంపై తీవ్రంగా ఉంటుందని పాకిస్థాన్ ఆందోళన చెందుతోంది. ముఖ్యంగా, ఇరాన్‌లో సుప్రీం లీడర్ ఖమేనీ ప్రభుత్వం కూలిపోతే బలూచిస్థాన్ ఉద్యమం మరింత ఉద్ధృతమవుతుందని పాకిస్థాన్ భావిస్తోంది. ఈ అంశాన్ని ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సమావేశంలో పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్‌తో పాటు, ఇరాన్ సరిహద్దుల్లోని సిస్థాన్, బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోనూ బలూచ్ ప్రజలు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. ఇరాన్ ప్రభుత్వం వీరిపై అణచివేత ధోరణి అవలంబిస్తోందని ఆరోపణలున్నాయి. ప్రస్తుత



పరిస్థితుల్లో ఈ రెండు ప్రాంతాల్లోని బలూచ్ ప్రజలు ఏకమై, ప్రత్యేక బలోచిస్థాన్ కోసం తమ పోరాటాన్ని తీవ్రతరం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఇప్పటికే పాకిస్థాన్ సైన్యంపై దాడులను పెంచింది. గతంలో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు హైజాక్ ఘటనలో కూడా ఈ సంస్థ ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలున్నాయి.

జైష్ అల్ అదిల్

ఇరాన్, పాకిస్థాన్ దేశాలకు పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న 'జైష్ అల్ అదిల్' అనే మిలిటెంట్ సంస్థ మరో తలనొప్పిగా మారింది. ఇది ఇరాన్‌కు చెందిన వేర్పాటువాద సంస్థ అయినప్పటికీ, ఇందులో అధికశాతం బలూచ్ సభ్యులు ఉండటంతో దీని కార్యకలాపాలు పాకిస్థాన్‌ను కూడా కలవరపెడుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తమకు అనుకూలమైన అవకాశమని జైష్ అల్ అదిల్ ఇప్పటికే ప్రకటించింది. "ఇరాన్ ప్రజలందరి పట్ల జైష్ అల్ అదిల్ సోదరభావాన్ని ప్రకటిస్తోంది. ముఖ్యంగా బలూచిస్థాన్ ప్రజలు సాయుధ దళాలపై పోరాటానికి సిద్ధం కావాలి" అని ఆ సంస్థ ఒక ప్రకటనలో పిలుపునిచ్చింది. బలూచ్ ప్రజలు పాకిస్థాన్ జనాభాలో సుమారు 3.6 శాతం, ఇరాన్, అఫ్ఘానిస్థాన్ జనాభాలో దాదాపు 2 శాతం వరకు ఉన్నారు. ఈ వర్గాలు ఏకమైతే పరిస్థితి తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. బాహ్య బెదిరింపులతో పాటు, ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ప్రభుత్వానికి దేశంలోని మైనారిటీ వర్గాల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. షియా ఆధిపత్యం గల ఇరాన్‌లో బలూచ్, కుర్దు వంటి మైనారిటీ వర్గాలు (ఎక్కువగా సున్నీలు) ఖమేనీ ప్రభుత్వ పాలనలో అణచివేతకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశ జనాభాలో దాదాపు 15 శాతంగా ఉన్న కుర్దులు (సుమారు 10 నుంచి 12 మిలియన్ల మంది) ఖమేనీ ప్రభుత్వం పతనమైతేనే తమ పరిస్థితులు మెరుగుపడతాయని భావిస్తూ, ఆ దిశగా ప్రజలను సమీకరించే ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం- ఒకే గ్రామానికి చెందిన 9 మంది యువకులు మృతి!

మొదటి పేజి తరువాయి

9 మంది యువకులు మృతి చెందారు. బెంగాల్? జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. "పశ్చిమ బెంగాల్?లోని పురులియా జిల్లా, బలరాంపూర్? పోలీస్? స్టేషన్? పరిధిలోని నామ్శోల్? గ్రామం సమీపంలో శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. హైవేపై బొలెరో ఎస్?యూవీ కారు, ట్రక్కు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. దీనితో కారు బోల్తా పడి పూర్తిగా ధ్వంసం అయ్యింది. కారులో ఉన్న వారిని స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలించాం. అయితే అప్పటికే అందులోని తొమ్మిది మంది మరణించినట్లు వైద్యులు తెలిపారు. కారులో ఉన్నవారు బెంగాల్?లో జరిగిన ఓ వివాహ వేడుకకు వెళ్లి, తిరిగి వస్తున్నారు. వారంతా ఝూర?ండ్?లోని తిలైటాండ్ గ్రామానికి చెందినవారని తెలిసింది. ప్రాథమిక దర్యాప్తులో అతివేగం, నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. కేసు నమోదు చేశాం. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది." – సౌమ్యదీప్? మల్లిక్?, బలరాంపూర్? పోలీస్ స్టేషన్ ఇన్?ఛార్జ్?

**కారును ఢీకొని బోల్తాపడిన ట్రక్కు**



**అందరూ ఒకే గ్రామానికి చెందిన యువకులు**

'పశ్చిమ బెంగాల్?లోని పురులియా జిల్లాలోని అడబానా గ్రామంలో ఓ వివాహ వేడుక జరిగింది. ఆ పెళ్లికి ఝూర?ండ్?లోని నిమ్డిహ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలైటాండ్? గ్రామానికి చెందిన పలువురు వెళ్లారు. వాళ్లు శుక్రవారం తిరిగి వస్తుండగా నామ్శోల్ గ్రామ సమీపంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. దీనితో బొలెరో యజమాని సహా అందులోని వారంతా మరణించారు. అయితే మృతులందరూ ఒకే గ్రామానికి చెందిన యువకులు కావడంతో, అక్కడ విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీసుల సాయంతో పోస్ట్ మార్టం తరువాత, మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగిస్తాం' అని నీమ్?దీహ్ పోలీస్? స్టేషన్ ఇన్?ఛార్జ్? శాంతన్ తివారీ తెలిపారు.

**బోల్తా పడిన బొలెరో కారు**

**బెంగాల్ భారీగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు!**

బెంగాల్, హౌరాలోని బగ్నాన్?లో గురువారం ఓ ప్రయాణికుల బస్సును, ట్రక్కు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, దాదాపు 26 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై బీజేపీ నాయకుడు సువేందు అధికారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రోడ్డు భద్రతా ప్రమాణాలు అడుగంటాయని విమర్శించారు. బెంగాల్? పెరుగుతున్న ప్రాణాంతక ప్రమాదాలకు– మౌలిక రోడ్డు రవాణా సదుపాయాలు కల్పించకపోవడం సహా, ట్రాఫిక్? నియంత్రణ, భద్రత నిబంధనల అమలులోని వ్యవస్థాగత వైఫల్యాలే కారణమని ఆయన అన్నారు. కనుక ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోం

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాము ఎవరితో వివాదాలు కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల(జూన్) 23వ తేదీ తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతుందని... ఈ భేటీలో చర్చించిన తర్వాత చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తామని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణని ఏపీ మొదట ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించడమే తమ అభ్యంతరమని తెలిపారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఢిల్లీలో ఇవాళ(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఎవరితోనూ తాము వివాదం కోరుకోవడం లేదని.. ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాజిల్లాలో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్‌ఓసీకి తాను అడిగినందుకు మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుపడుతున్నారని.. ఆయన వాదనలో పస లేదని చెప్పారు. 2023లో కేంద్రానికి హరీష్‌రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. తెలంగాణలో తమ ప్రాజెక్టులు పూర్తయి, పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకున్న తర్వాతే ఆంధ్రప్రదేశ్ వారి ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నీళ్లు, నిధుల పేరిట మోసపూరిత సెంటిమెంట్‌ని గతంలో బీఆర్ఎస్ నేతలు అడ్డుపెట్టుకున్నారని.. ఇప్పుడు జలాలను సంజీవని అని భావిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని మండిపడ్డారు. గతంలో ఏపీకి అన్ని హక్కులు రాసిచ్చారని ఆరోపించారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని చెప్పుకొచ్చారు. గోదావరి





జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించారని చెప్పారు. ఈ ఏడాదిలో తెలంగాణలో పండిన అత్యధిక పంటలకు కాళేశ్వరం నీళ్లకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచ్చింది కేసీఆర్, హరీష్‌రావులే అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. తెలంగాణ ధాన్యాగారంగా మారేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సంబంధం లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల హక్కులను కేసీఆర్, హరీష్‌రావే ఏపీకి రాసిచ్చారని ఆరోపించారు. జలవివాదాలు పెట్టుకోవడం తమ విధానం కాదని స్పష్టం చేశారు. చర్చలతోనే సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీష్‌రావే అని ఆరోపించారు. అధికారం కోల్పోయిన అసహనంలో హరీష్‌రావు ఉన్నారని విమర్శించారు. తాను కేంద్రమంత్రులను కలిసే ఒకరోజు ముందే కిషన్‌రెడ్డి కలిశారని చెప్పారు. కేటీఆర్‌కు కిషన్‌రెడ్డి లైజనింగ్ అధికారిగా పనిచేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్‌షా అన్నారని గుర్తుచేశారు. కేబినెట్ నిర్ణయం తర్వాతే కాళేశ్వరం కట్టారని ఎంపీ ఈటల రాజేందర్ చెబుతున్నారని అన్నారు. ఏది నిజమో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేలు నాయిని, కడియం శ్రీహరిపై మంత్రి కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు

కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అదే సమయంలో గోదావరి పుష్కరాల నిధులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై, తెలంగాణ కేంద్ర మంత్రులపైనా ఆమె విమర్శలు గుప్పించారు.

**భద్రకాళి ఆలయం ఎవరి సొత్తు కాదు**

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీరుపై కొండా సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "భద్రకాళి ఆలయం ఎవరి సొంత ఆస్తి కాదు. కానీ కొందరు అది తమదే అన్నట్లుగా భావిస్తున్నారు" అంటూ నాయినిని ఉద్దేశించి విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలకు నాయిని రాజేందర్ రెడ్డి అడ్డుపడుతున్నారని ఆమె ఆరోపించారు. భద్రకాళి అమ్మవారికి ఆగమశాస్త్ర నియమాల ప్రకారమే బోనం సమర్పించాలని నిర్ణయించామని, అయితే అక్కడ జంతుబలులు ఇస్తారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. "అమ్మవారు శాకాహారి అనే విషయం అందరికీ తెలుసు. ఏళ్లుగా అక్కడ పనిచేస్తున్న అర్చకుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నాం. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకొచ్చి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తాం" అని సురేఖ స్పష్టం చేశారు.

**కడియం నామోషీ ఫీలవుతున్నారు**

ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కూడా మంత్రి సురేఖ తీవ్ర ఆరోపణలు చేశారు. కడియం శ్రీహరిని ఉద్దేశించి మాట్లాడుతూ, తాను మంత్రిగా ఉండటం చూసి కడియం నామోషీగా భావిస్తున్నారని అన్నారు. "అందుకే నా మంత్రి పదవి పోతుందని ఆయన తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. ముఖ్యమంత్రి వద్దకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు వెళ్లి నాపై లేనిపోనివి చెబుతున్నారు" అంటూ సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. "నాకు అదృష్టం ఉంది కాబట్టి మంత్రి అయ్యాను. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యారు. అలాంటప్పుడు నన్ను మంత్రి పదవి నుంచి దిగిపోవాలని అనుకోవడం ఎంతవరకు సమంజసం? నా కుమార్తెకు అదృష్టం లేక ఎమ్మెల్యే కాలేదు. కడియం కుమార్తెకు అదృష్టం ఉంది కాబట్టి ఎంపీ అయ్యింది. అందుకోసం నేను ఆమె ఎంపీ పదవి తీసేయాలని అంటున్నానా?" అని మంత్రి సురేఖ ప్రశ్నించారు.

**పుష్కరాలకు నిధులు, కేంద్రంపై విమర్శలు**



గోదావరి పుష్కరాల నిర్వహణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. పుష్కరాల కోసం కేంద్రం రూ. 200 కోట్లు కేటాయించాలని కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు. "ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణలోనే గోదావరి పుష్కరాలు అధికంగా జరుగుతాయి. భద్రాచలంలోని శ్రీరాముని పాదాల నుంచే గోదావరి ప్రవహిస్తుంది, ఇక్కడే పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తాం" అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపడం తగదని హితవు పలికారు. గోదావరి పుష్కరాల నిధుల విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని, లేనిపక్షంలో వారు చేతకాని మంత్రులుగా చరిత్రలో నిలిచిపోతారని ఆమె వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## విషం.. విషాదం.. గుణపాఠం

పాకిస్థాన్ నుంచి ఏం నేర్చుకోగలం? ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రశ్నే అసంబద్ధంగా అనిపిస్తుంది! పహల్గాం దారుణం.. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ వ్యతిరేక ఉద్వేగాల్లో ఊగిపోవటమే ఎక్కువ కనపడుతోంది. ఉద్వేగాల్లో ఊగిపోతున్నప్పుడు తార్కిక ఆలోచన మందగిస్తుంది. గతం%-%వర్తమానం మధ్య సంబంధాలను పట్టించుకోలేం. దీర్ఘకాలిక దృష్టితో వ్యవహారాలను చూడలేం. నిలకడగా విషయాల లోతుల్లోకి వెళ్లలేం. ఇవన్నీ అవగాహనకు అడ్డంకులుగా నిలిచే మాట నిజమే! ఈ లోటుపాట్లు ఉన్నా ఉద్వేగభరిత వాతావరణం వాస్తవాల తీరంవైపు వెళ్లేందుకూ కొంత తోడ్పడుతుంది. దేశాల చరిత్రల నుంచి గుణపాఠాలు నేర్చుకునేలా చేస్తుంది. నియంతృత్వ రాజ్యం కిరాతకాల నుంచీ మతతత్వ ఉన్మాదాల నుంచీ, మైనారిటీల దారుణ అణచివేతల నుంచీ దూరంగా ఉందామనుకుంటే పాకిస్థాన్ నుంచి మనం నేర్చుకునేది చాలానే ఉంటుంది. మతం ఏదైనా కావచ్చు. దాన్ని రాజకీయ ప్రయోజనాలకూ, ప్రభుత్వ విధానాలకూ ఆధారం చేసుకుంటే జరిగే నష్టం భారీగా ఉంటుంది. మెజారిటీ మతోన్మాదంతో పౌరహక్కులు హరించుకుపోతాయి. మతంలో మంచిచెడులు ఉన్నాయని చెప్పటమే జాతి వ్యతిరేకత అయిపోతుంది. మతాన్ని వ్యతిరేకించటం దేశద్రోహంగా మారిపోతుంది. లౌకిక వాదం విదేశీ సిద్ధాంతంగా ముద్రపడుతుంది. పాశ్చాత్య వైపరీత్యంగా సామ్యవాద దృక్పథంపై వ్యతిరేక ప్రచారం జరుగుతుంది. స్వేచ్ఛా ఆలోచనలకూ, ప్రయోగాలకూ సంకెళ్లు పడతాయి. మొత్తంగా దేశమే ఆలోచనలపరంగా అధోగతి వైపుగా అడుగులు వేస్తుంది. మానవ మేధే సంకుచితమై పోతుంది. ఈ విపరిణామాలన్నిటికీ పాకిస్థాన్ ఎలా రంగస్థలంగా మారిపోయిందో వివరిస్తూ ఆ దేశానికే చెందిన ప్రముఖ పరిశోధకురాలు ఫరానాజ్ ఇస్పాహానీ అద్భుతమైన పుస్తకం రాశారు. పాకిస్థాన్ అంటే పవిత్రభూమి అనే అర్థమూ ఉంది. అట్లాంటి పవిత్రభూమిని మరింత పవిత్రంగా మారుస్తామనే లక్ష్యంతో మతతత్వవాదులు ఒడికట్టిన దారుణాలను 'ప్యూరిఫయింగ్ ద ల్యాండ్ ఆఫ్ ద ప్యూర్'లో లోతుగా విశ్లేషించారు. అమెరికాలోనూ నివసించి ఆ తర్వాత పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ తరఫున ఒక దఫా నేషనల్ అసెంబ్లీకీ ఫరానాజ్ ఎన్నికయ్యారు. అయినా తాను ఒకనాడు ప్రాతినిధ్యం వహించిన పార్టీ తప్పిదాలనూ, వైఫల్యాలనూ, పరిమితులనూ నిశితంగా విమర్శించారు. ఇస్లామిక్ తీవ్రవాదానికి అల్పసంఖ్యాక వర్గాలు.. పాక్‌లోలాగా భారీగా బలి అవ్వటం ఎక్కడా జరగలేదు. 1947 నాటి భారత నాయకత్వం పాకిస్థాన్ ఒక రాజ్యంగా మనుగడ సాగిస్తుందని భావించలేదు. ఎప్పటికైనా అది భారత్‌లో మళ్లీ కలవక తప్పదనే ప్రకటనలు అప్పుడు చాలా వెలువడ్డాయి. వాటికి భిన్నంగా పాకిస్థాన్ ఇప్పటికీ ఒక రాజ్యంగా కొనసాగుతూ ఉండొచ్చు. కానీ ప్రజాస్వామ్యయుగంలో ఆధునిక విలువలపరంగా పాకిస్థాన్ విఫల దేశంగానే మిగిలిపోయింది. ఆధిపత్య వర్గాలు మతాన్ని ఆయుధంగా చేసుకుని అధికారాన్ని నిలుపుకొనే ప్రయత్నాల్లో ఆలోచనలూ, ప్రవర్తనలూ ఎంతటి విషతుల్యంగా మారిపోతాయనటానికి పాకిస్థాన్‌ను ఉదాహరణగా చెప్పుకొన్నా ఆ ప్రమాదం భారత్‌కు పూర్తిగా లేదనీ భరోసా ఇచ్చుకోలేం. మతంకోణంతో ఆలోచించటం ఇటీవల కాలంలో పెరిగిపోతోందని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పాఠశాలలూ, కళాశాలల బోధనల్లో ఏకపక్ష చరిత్రలూ, వక్రీకరణలూ పెరిగిపోతున్నాయి. హిందూ%-%ముస్లిం సంస్కృతులూ పరస్పర విరుద్ధమైనవేనంటూ వ్యాఖ్యానాలూ, రెండిటి మధ్యా వెయ్యేళ్లకు పైగా సంఘర్షణలూ సాగుతున్నాయంటూ సూత్రీకరణలూ వెల్లువెత్తుతున్నాయి. హిందూ సంస్కృతికి అందరూ లోబడి మసలాలనే వాదనలూ బలపడుతున్నాయి. మతాలు మనుషులకు కొత్తకాదు. భిన్న దేవతారాధనలూ కొత్తకాదు. ఒక మత ఆధిపత్యానికి పెద్దపీట వేసే మతతత్వాలు మాత్రం కొత్తవైనవి. రాజకీయాలు, అధికార తాపత్రయాలు లేకుండా మతతత్వాలు ఊపిరిపోసుకోలేవు. అవి లేనిదే వాటిని ఆచరణలో పెట్టే శక్తులు వ్యవస్థీకృతంగా వ్యవహరించలేవు. 1949లో ప్రకటించిన రాజ్యాంగ లక్ష్యాల తీర్మానంతోనే పాకిస్థాన్‌లో మతతత్వ రాజకీయాలకు పునాది పడింది. ఇస్లామిక్ రాజ్యాన్ని ఏర్పాటుచేయటమే రాజ్యాంగ రచన లక్ష్యంగా ఆ తీర్మానం పేర్కొంది. దాన్ని పాక్ రాజ్యాంగ సభ ఆమోదించింది. పాకిస్థాన్ ఏర్పాటుకు కీలక సూత్రధారి అయిన జిన్నా అప్పటికే మరణించారు. జిన్నా బతికి ఉంటే దాన్ని ఆమోదించేవారా? వ్యతిరేకించేవారా? అన్న విషయంపై ఇప్పటికీ ఏకాభిప్రాయం లేదు. హిందువులూ ముస్లింలూ రెండు విభిన్న జాతులకు చెందుతారనే సిద్ధాంత ప్రచారంతో పాకిస్థాన్ ఏర్పాటు కోసం జిన్నా రాజకీయ వ్యూహాలకు పదునుపెట్టటం తీవ్ర మత విభజనపరమైన ఆలోచనలకు దారితీసింది. అందులో సందేహం లేదు. కానీ ప్రత్యేక దేశంగా పాకిస్థాన్ ఏర్పాటు ఖాయమని తేలిపోయిన తర్వాత జిన్నా ద్విజాతి సిద్ధాంతం గురించి మాట్లాడలేదు. పాకిస్థాన్ రాజ్యాంగ సభలో 1947 ఆగస్టు 11న చేసిన ఉపన్యాసంలో మతానికి, రాజ్యానికి సంబంధంలేదని స్పష్టంగా వ్యాఖ్యానించారు. కుల, మత, జాతుల ఆధారంగా పాక్ ప్రభుత్వ వ్యవహారాలు ఉండవనీ ప్రతి పౌరుడికీ తాననుకున్న రీతిలో గుడికి, మసీదుకు, చర్చికి వెళ్లే స్వేచ్ఛ ఉందనీ చెప్పారు. నవీన పాకిస్థాన్‌లో హిందువు హిందువుగా ఉండదనీ, ముస్లిం ముస్లింగా ఉండదనీ, క్రిస్టియన్ క్రిస్టియన్‌గా ఉండదనీ, ప్రతి వ్యక్తీ పౌరుడుగా మాత్రమే గుర్తింపు పొందుతాడనీ మతం వ్యక్తిగత విశ్వాసానికి మాత్రమే పరిమితమవుతుందనీ ఘనంగా చెప్పారు. అందుకు అనుగుణంగా గవర్నరు జనరల్‌గా ఉండగా కొన్ని నిర్ణయాలూ తీసుకున్నారు.

# ఇదెక్కడి దౌత్యనీతి?!



దేన్నయినా ఒకటికి పదిసార్లు చెబితే అది నిజమై కూర్చుంటుందని, ప్రపంచం దాన్ని మాత్రమే విశ్వసిస్తుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టిగా నమ్ముతున్నట్టున్నారు. పాకిస్తాన్ ఉగ్ర ఎత్తుగడను తిప్పికొట్టడానికి మన దేశం 'ఆపరేషన్ సిందూర్'తో అక్కడి ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. దానికి ప్రతిగా భారత్‌పై పాక్ సైన్యం చేసిన దాడుల్ని తిప్పి కొట్టడంతోపాటు పాకిస్తాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. గత నెల 6న మొదలై 9వరకూ సాగిన ఈ ఘర్షణలు... ఇరుపక్షాలూ 11న కాల్పుల విరమణ ప్రకటించటంతో ముగిశాయి. కానీ ట్రంప్ వేరే పనిలేనట్టు ఆనాటి నుంచీ 'కాల్పుల విరమణ' తన ఘనతేనంటూ చెప్పుకు తిరుగు తున్నారు. అక్కడితో ఆగలేదు. సంధి కుదుర్చుకోనట్టయితే వాణిజ్య ఒప్పందం ఉండబోదని భారత్‌ను హెచ్చరించాకే ఇది సాధ్యమైందని చెబుతున్నారు. మన దేశం దాన్ని ఖండించినప్పుడు 'అవును... నిజమే. వారిద్దరూ మాట్లాడుకొని సంధి కుదుర్చుకున్నారు. ఇందులో మాపాత్ర లేద'ని నాలుక మడతేస్తుంటారు. మళ్లీ నాలుగు రోజులు గడిచేసరికల్లా పాత పాటే అందుకుంటారు. భారత్, పాకిస్తాన్‌లు కాల్పుల విరమణ ప్రకటించటానికి కొన్ని గంటల ముందు ట్రంప్ ఆ సంగతి వెల్లడించటమైతే వాస్తవం. ప్రకటించటంలో రెండు దేశాలూ కొంత వ్యవధి తీసుకోవటాన్ని ఆసరా చేసుకున్న ట్రంప్ దాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. తాజాగా బుధవారం మరోసారి ఆ పనే చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 35 నిమిషాలసేపు ఆయనతో ఫోన్‌లో సంభాషించారు. 'కాల్పుల విరమణ ప్రతిపాదన ఏ దశలోనూ మీ నుంచి రాలేదు. అలాగే వాణిజ్య ఒప్పందం గురించి ఇంతవరకూ మీ దేశంతో చర్చించలేదు' అని వివరణనిచ్చారు. అక్కడితో అయిందనుకుంటే... మరికొన్ని గంటలు గడిచాక మరోసారి ట్రంప్ పాత పాటే వినిపించారు. రష్యా%-%ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధాన్ని ఆపటానికి ప్రయత్నించి ఆయన అభాసుపాలయ్యారు. అక్కడ యథావిధిగా పోరు సాగుతోంది. గాజాలో ఇప్పటికి 56,000 మంది పౌరుల్ని ఊచకోత కోసిన ఇజ్రాయెల్‌పై చర్యకు అడ్డుపడటమే కాదు... వారంరోజుల క్రితం దాన్ని ఉసిగొల్పి ఇరాన్‌పై దాడులు చేయించారు. ప్రతి దాడులు చేస్తున్న ఇరాన్‌ను బెదిరిస్తున్నారు. పైగా ఆ దేశంపై సైనిక దాడికి పథక రచన చేస్తున్నారు. పశ్చిమాసియా ఊబిలోకి దేశాన్ని దించవద్దంటూ స్వదేశంలో, స్వపక్షంలో అనేకులు హెచ్చరిస్తున్నా ట్రంప్‌కు పట్టడం లేదు. ఇలాంటి వ్యక్తి భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంధి కుదిర్చానని ఎలా చెప్పుకుంటారో అనూహ్యం. కశ్మీర్ సమస్యపై గానీ, భారత్%-%పాక్‌ల మధ్య ఉన్న ఇతరేతర సమస్యలపై గానీ మూడో పక్షం జోక్యాన్ని అంగీకరించ బోమని దశాబ్దాలుగా భారత్ చెబుతూనే ఉంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఈ వైఖరే కొనసాగుతోంది. తాజాగా మోదీ ప్రభుత్వం దీన్ని మరికాస్త సవరించింది. మూడో పక్షం జోక్యాన్ని ఒప్పుకోబోమని చెబుతూనే ముమ్మందు పాకిస్తాన్‌తో చర్చలంటూ జరిగితే ఆక్రమిత కశ్మీర్(పీఓకే) పైనా, ఉగ్రవాదుల అప్పగింత పైనా మాత్రమేనని స్పష్టం చేసింది. ట్రంప్‌తో సంభాషించినప్పుడు పెహల్‌గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన 'ఆపరేషన్ సిందూర్' మొదలుకొని అన్ని విషయాలూ మోదీ పూసగుచ్చినట్టు చెప్పారని, ఇక నుంచి ఉగ్రదాడిని పరోక్ష యుద్ధంగా పరిగణించదల్చుకోలే దని, దాన్ని యుద్ధంగానే చూస్తామన్నారని మన విదేశాంగ కార్యదర్శి మిస్రీ తెలియజేశారు. జిత్తులమారితనం దౌత్యం అనిపించుకోదు. స్పష్టంగా, పారదర్శకంగా, అరమరికలు లేకుండా వ్యవహరించినప్పుడే ఎంతటి సంక్లిష్ట సమస్యయినా దారికొస్తుంది. దౌత్యం విజయవంతమవుతుంది. బెదిరింపులకు దిగటం, బెదిరించానని గొప్పలుపోవటం దౌత్యమెలా అవుతుంది? తన వ్యాపారాన్ని విస్తరించుకోవటానికీ, ప్రత్యర్థులపై పైచేయి సాధించటానికీ పూర్వాశ్రమంలో నేర్చు కున్న కళలన్నీ ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రదర్శిస్తున్నట్టు కనబడుతోంది. దీన్ని వదిలించుకోనట్టయితే నవ్వులపాలవుతానన్న ఆలోచన ఆయనకు స్ఫురిస్తున్నట్టు లేదు. ఉగ్రవాదులకు పాక్ సైన్యం ఊత మిస్తున్న వైనం స్పష్టంగా కనబడుతున్నా ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు బుధవారం విందుకు ఆహ్వానించారు. అది ఆయన ఇష్టం. కానీ అదే రోజు మోదీ అక్కడుండాలని కోరుకోవటం, వేరే దేశాల పర్యటన రద్దుచేసుకుని వాషింగ్టన్ రమ్మనటం హుందాతనం అనిపించుకుంటుందా? పరస్పరం కత్తులు దూసుకుంటున్న వైరిపక్షాలను ఒకేసారి పిలవటం తెలివితక్కువతనం అను కోవాలా? అతి తెలివి అనుకోవాలా? ఒకపక్క కశ్మీర్ సమస్యను అంతర్జాతీయం చేయటం సమ్మతం కాదని మన దేశం పదే పదే చెబుతున్నా ఈ మూర?త్వం దేనికి? రేపో మాపో ఇరాన్‌పై తాము దండెత్తితే రీఫ్యూయలింగ్ కోసం పాకిస్తాన్ అవసరపడుతుంది. అందుకోసం ఆ దేశాన్ని దువ్వుతూ మనల్ని ఉద్ధరించటానికి కంకణం కట్టుకున్నట్టు ఈ కపటనాటకం ఎందుకు? జీ7 శిఖరాగ్ర సదస్సు నుంచి హడావిడిగా నిష్క్రమించనట్టయితే, అక్కడ మోదీ ప్రసంగాన్ని నేరుగా విన్నట్టయితే ట్రంప్‌కు విషయం కాస్తయినా అర్థమయ్యేది. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమా ణాలు పాటిస్తున్న పాశ్చాత్య దేశాలను మోదీ నిశితంగా విమర్శించారు. సొంత కారణాలతో కొన్ని దేశాలపై ఆంక్షలు పెడుతూ, ఉగ్రవాదుల్ని ఉసిగొల్పే దేశాలను మాత్రం నెత్తిన పెట్టుకుంటున్నారని మోదీ చెప్పారు. అయినా ట్రంప్ ధోరణి మారలేదు. ఈ పరిస్థితుల్లో ఇరాన్‌తో సహా అన్ని అంతర్జాతీయ అంశాల్లోనూ స్వతంత్ర విధానం పాటించటమే మనకు శ్రేయస్కరం. ద్వంద్వ నీతిని అనుసరించేవారికి తమ స్థానం ఏమిటో చెప్పనట్టయితే మనమే నష్టపోతాం.

# బనకచర్లపై ఈ ద్వంద్వ వైఖరి ఎందుకు?




గోదావరి నీరు సముద్రంలోకి పోయినా పర్వాలేదు.. కానీ దిగువున ఉన్న ఆంధ్రప్రదేశ్ మాత్రం వాడుకోవడానికి వీల్లేదంటూ అడ్డంగా వాదిస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు.. తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ నీళ్ల రాజకీయం చేసి మరోసారి సెంటిమెంట్ రెచ్చగొట్టి రాజకీయం జుర్రు కోవాలని చూస్తున్నారు.. గోదావరి వృథా జలాలపై జల రాజకీయాలు చేసి రాజకీయ లబ్ది పొందా లన్న ధోరణి వారిలో కనపడుతోంది.

### ఇంజినీరింగ్ అంటే చదువు కాదు.. జీవితాన్ని మార్చే అవకాశం!

గోదావరి నీళ్ల తరలింపు అంశం రాజకీయాలు చేసి, తెలంగాణా ప్రజల్లో భావోద్వేగాలు, సెంటిమెంటును రెచ్చ గొట్టి రాజకీయంగా బతకాలన్న దురాశతోనే నీటి నిప్పు రాజేస్తున్నారు. గోదావరి నుండి సముద్రంలోకి పోతున్న అపారమైన వరద నీటిని వాడుకునేందుకు గోదావరి బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేశారు సీఎం చంద్రబాబు.. కానీ ఈ అనుసంధానంపై తెలంగాణ యాగీ చేయడం దురదృష్టకరం. ఏ నదీ అయినా పరీవాహక ప్రాంతంలో చిట్టచివరన ఉండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కును సహజ న్యాయ సూత్రాల ప్రకారం ట్రిబ్యునల్ కల్పిస్తాయి.

### - చెట్టుకు కట్టేసి కొడితే.. డబ్బు తిరిగొస్తుందా? వృథా నీటిపై ఇంత రాద్ధాంతమా..?

గోదావరి బనకచర్ల అనుసంధానంపై బీఆర్ఎస్ మొదట రగడ మొదలు పెట్టింది. ఆ పార్టీ మీడియాలో ప్రతిరోజూ వరస బెట్టి ఈ అనుసంధానంపై ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు రాస్తూ విషం కక్కుతుంది. ఇప్పటి వరకు కృష్ణానది నీళ్లన్నీ దోచుకుపోయారని, ఇప్పుడు గోదావరి నీళ్లపై కన్ను పడిందంటూ సెంటిమెంట్ రెచ్చగొడుతూ తప్పుడు కథనాలు రాస్తున్నారు.. ఎగువ రాష్ట్రం తెలంగాణా ఉపయోగించుకోగా మిగిలిన నీరు మాత్రమే కిందకు పోతుందన్న ఇంగితం కూడా లేకుండా బీఆర్ఎస్ వ్యవహరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తుంది. బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంతో తామెక్కడ వెనుకబడిపోతామోననే భయంతో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా బీఆర్ఎస్‌కు వంత పాడుతూ గోదావరి -బనక చర్ల అనుసంధానానికి తాము వ్యతిరేకమని మొదలుపెట్టి కేంద్రానికి ఫిర్యాదులు చేస్తున్నారు.

గత విమాన ప్రమాదాల నుండి మనమేం నేర్చుకోమా?

తెలంగాణకు ఏ నష్టం లేదు..

గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రం తెలంగాణకు ఎటువంటి నష్టం లేదు. కేవలం సముద్రంలోకి వృథాగా పోతున్న వరద నీటిని మాత్రమే తరలిస్తామని ఏపీ ప్రభుత్వం చెబుతుంది. కానీ రాజకీయ దురు ద్దేశంతో ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కేంద్రానికి ఫిర్యాదులు చేస్తూ మొండిగా వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు ఎన్నడూ వ్యతిరేకించలేదు. అయినా చంద్రబాబు తెలంగాణా ప్రాజెక్టులను ఆడుకొన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు.. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జరుగుతున్న విచారణను డైవర్ట్ చేసేందుకే బీఆర్ఎస్ నేతలు బనకచర్ల ప్రాజెక్టుపై విషం కక్కుతున్నారు..

బస్టాప్‌లను.. మెరుగుపరచండి!

ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరించి..

2019లో జగన్- కేసీఆర్ హైదారాబాద్‌లో ప్రగతి భవన్‌లో సమావేశం అయి అలై బలై నిర్వహించారు.. ఏపీ ప్రజలకు ప్రయోజనం కలిగించేలా అన్నీ అంశాల్లో ఇచ్చి పుచ్చుకొనే ధోరణితో వ్యవహరిస్తామని ఆదర్శాలు వల్లించారు. రెండు రాష్ట్రాల మధ్య ఖడ్గ చాలనం కాదు, కరచాలనం కావాలి.. కత్తులు దూసేది లేదు. చేతులు కలుపుతాం అని పొరుగు రాష్ట్రాలతో ఇచ్చి పుచ్చుకునే విధంగా వ్యవహరిస్తాం అన్నారు కేసీఆర్. దశాబ్దాల సాగునీటి కష్టాలను దూరం చేసేందుకు గోదావరి నీటిని శ్రీశైలం ప్రాజెక్టుకు తరలించాలని ఇద్దరు సీఎంలు నిర్ణయించారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువని అందుకే గోదావరి నీటిని ఉపయోగించుకుని రాయల సీమ, తెలంగాణా ప్రాంతాల సాగునీటి సమస్యను పరిష్కరించాలని రెండు ప్రభుత్వాలు వేసిన ఈ అడుగు దేశానికి ఆదర్శంగా నిలుస్తుందంటూ ఇద్దరు ముఖ్యమంత్రులు ఆనాడు సుద్దులు చెప్పారు.. కానీ ఓడిపోయాక ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రాజకీయాలు చేసి సెంటిమెంట్ రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు.

జల రాజకీయం ఇంకా ఎన్నాళ్లు..?

బీఆర్ఎస్ నాయకులకు భావోద్వేగం, సెంటిమెంట్ లేకుండా పూటగడవదు. రాజకీయ మనుగడ లేదు.. వారు సెంటిమెంట్‌ను రగిలించడమే లక్ష్యంగా జల రాజకీయం చేస్తున్నారు.. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలనే బనకచర్ల తీసుకెళ్తుంటే తెలంగాణకు జరిగే నష్టం ఏమిటో అర్థం కావడం లేదు. తెలంగాణాలో గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీ, సుందిళ్ల బ్యారేజీ కట్టారు. మహారాష్ట్రలో పుట్టిన గోదావరి తెలంగాణలోని బాసర, మంథని, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం మీదుగా ఆంధ్రప్రదేశ్‌కి వెళ్తుంది. భద్రాచలం దాటిన తర్వాత ఇక ఆ నీరంతా రాజమండ్రి, అంతర్వేది మీదుగా సముద్రంలో కలుస్తుంది. ఏపీలో గోదావరిపై ధవళేశ్వరం మాత్రమే ప్రధాన ప్రాజెక్ట్ వుంది. ప్రస్తుతం పోలవరం నిర్మాణంలో ఉన్నది.

సీమ కరువును తీర్చే ప్రాజెక్ట్

రాయలసీమ రైతుల అవసరాల దృష్ట్యా, గోదావరి నీళ్లు తరలించడం ద్వారా పల్నాడు, రాయలసీమ, వెలుగొండ, ప్రకాశం జిల్లాల సాగునీటి కష్టాలు తీర్చి రాయలసీమను కరువు రక్కసి నుండి కాపాడనున్నది బనకచర్ల ప్రాజెక్టు.. బనక చర్ల రాయలసీమ సాగునీటి జీవనాడి. పోలవరం - బనకచర్ల అనుసంధానం ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు గోదావరి వరద జలాలు తరలించి రాయలసీమను కరువు రక్కసి నుంచి రక్షించాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. వృథాగా పోతున్న విలువైన గోదావరి నది జలాలు సముద్రం పాలు అవుతున్న పరిస్థితుల్లో కృష్ణాకు, గోదావరి జలాలు తరలించి వృథా జలాలను సద్వినియోగం చేసేందుకు చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తుంటే.. సైంధవుల వలె అడ్డుపడుతున్నారు బీఆర్ఎస్ నాయకులు.

# ఆరోగ్య భాగ్యం... ఆనంద యోగం!



స్వామి వివేకానంద 1893 నాటి సర్వమత సమ్మేళనంలో 'యోగా'ను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 121 ఏళ్ల తరవాత 2014 సెప్టెంబరు 27న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. దాంతో మరుసటి సంవత్సరం నుంచి ఏటా జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహించడం మొదలైంది. ఇలా యోగా ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. స్వామి వివేకానంద 1893 నాటి సర్వమత సమ్మేళనంలో 'యోగా'ను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 121 ఏళ్ల తరవాత 2014 సెప్టెంబరు 27న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. దాంతో మరుసటి సంవత్సరం నుంచి ఏటా జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహించడం మొదలైంది. ఇలా యోగా ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. 'మనస్యేకం, వచస్యేకం, కర్మణ్యేకం మహాత్మానాం' అన్నది ఆర్యోక్తి. అంటే మనసులో ఉన్నదే చెప్పి, చెప్పిందే చేసేవారిని మహాత్ములు(గ్రేట్ సోల్)గా పరిగణిస్తారు. దీన్నే మనం త్రికరణశుద్ధిగా (మనసా, వాచా, కర్మణా) అంటాం. అంటే ఆలోచన, మాట, కర్మల్లో స్వచ్ఛత ఉండటం. త్రికరణశుద్ధిగా జీవించే జీవితం నిజాయతీ, శ్రద్ధ, సమైక్యతల ద్వారా ప్రశాంతతను, ఆనందాన్ని కలిగిస్తుంది. ఈ త్రికరణశుద్ధి లేదా స్వచ్ఛతను సాధించడం సాధ్యమేనా అంటే, అవుననే సమాధానం వస్తుంది. చిత్తశుద్ధి కోసం పతంజలి యోగశాస్త్రాన్ని, వాక్‌శుద్ధి కోసం పాణిని వ్యాకరణ శాస్త్రాన్ని, కర్మ (దేహ) శుద్ధి కోసం చరకుడు ఆయుర్వేద శాస్త్రాన్ని మనకు ప్రసాదించారు. ఇదే భారతదేశ గొప్పతనం. వాటిలో యోగశాస్త్రానికి విశేష ప్రాధాన్యముంది.


సాధన ద్వారానే సాధ్యం


అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలకు తోడు మనసు కలిపి మొత్తం పదకొండు ఇంద్రియాలు. వీటిలో అత్యంత క్లిష్టమైంది, చంచలమైంది మనసు (చిత్తం). అందుకే 'మనోజయః ఏవ మహాజయః' అన్నారు పెద్దలు. అంటే మనసును జయించడమే నిజమైన గొప్ప విజయం. ఆయుధాలు, బలంతో ఎదుటివారిని జయించడం కాకుండా వారి మనసు గెలుచుకుంటే ప్రపంచంపైనే విజయం సాధించవచ్చు. నిజానికి చిత్తశుద్ధిని పొందగలిగితే వాక్‌శుద్ధి, కర్మశుద్ధి సాధించడం సులువవుతుంది. ఎందుకంటే ఈ మూడింటిలో మనసును నిగ్రహించడమే చాలా కష్టం. దీనికి కారణం 'వృత్తి ప్రవాహ ఇతి చిత్తః' (ప్రవహించే లక్షణం కలది మనసు). ఈ ప్రవాహాన్ని పూర్తిగా ఆపలేకపోయినా, ఆనకట్ట వేసి మనకు నచ్చిన వైపు మళ్లించవచ్చు. మనసును వశపరచుకున్నప్పుడే ఇది సాధ్యం. యోగా ద్వారానే ఇది కుదురుతుంది.

ఉత్తమ వ్యక్తిత్వం, మానసిక ప్రశాంతత...

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనే ఎనిమిదింటిని ఆచరించడం ద్వారా సంపూర్ణ మనోనిగ్రహం సాధ్యమవుతుందని అష్టాంగయోగంలో పతంజలి పేర్కొన్నాడు. సమాజం కలిసి మెలిసి క్రమపద్ధతిలో శాంతియుతంగా సాగడానికి అవసరమైన అహింస, సత్యం, అస్తేయం (దొంగతనం చేయకపోవడం), ఆస్తిక్యం (భగవంతుడిపై విశ్వాసం), స్థైర్యం, క్షమ లాంటి ఆచరణాత్మక మార్గాలను యమ యోగాంగం సూచిస్తుంది. సమాజంలో ఎలా నడుచుకోవాలో ఇది బోధిస్తుంది. పరోపకారం, సంతుష్టి, అంతః, బాహ్యశౌచం, శ్రద్ధ, జపం, సహనం లాంటివి ఆచరించడం ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడానికి నియమ యోగాంగం అక్కరకొస్తుంది. స్థిరంగా, సుఖంగా ఒకే స్థితిలో ఉండటమే ఆసనం. బలం, శరీరశుద్ధి, దీర్ఘాయుష్షును పెంపొందించే శారీరక భంగిమలు ఇందులో ఉంటాయి. ప్రాణం అంటే జీవక్రియ. ఆయామం అంటే పెంచడం. ప్రాణాయామం ద్వారా దోషాలు దగ్ధమవుతాయి. శ్వాస నియంత్రణకు సంబంధించిన సాధన వ్యవస్థ దీనిలో ఉంటుంది. మనసును, బుద్ధిని శాంతింపజేసి, వాటిని నిర్మలంగా ఉంచి, బాహ్య పరధ్యానాలను ఉపసంహరించుకుని, తద్వారా ఇంద్రియాలను నియంత్రించడం ప్రత్యాహారం. ఒకే విషయంపై ఏకాగ్రతను నిలపడం ధారణ. అంటే పరమాత్మ, ఒక బిందువు, చిహ్నం లేదా వస్తువుపై మనసును కేంద్రీకృతం చేసి ఏకాగ్రతను పొందడం. శరీరంలోని ఒత్తిడి హార్మోన్లను తగ్గించడం ద్వారా ధ్యానం మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. జ్ఞాపకశక్తి, శ్రద్ధను మెరుగుపరచి శారీరక వ్యాధులను నియంత్రిస్తుంది. అష్టాంగయోగలో అతి ముఖ్యాంగమైన ధ్యానానికి కూడా నిరుడు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. డిసెంబరు 21ని 'అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం'గా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ధ్యాన స్థితిలో ధ్యానం, సాధకుడు, ఏకాగ్రత వేర్వేరుగా ఉంటాయి. ఈ మూడూ ఏకమైన స్థితే సమాధి. అనంత ఆనందం, ఆత్మసాక్షాత్కార నిజస్థితి ఇది. వ్యక్తి 'నేను' అనే భావన నుంచి, కోరికల నుంచి విముక్తి పొంది ఆత్మ నిజమైన స్వభావాన్ని తెలుసుకోవడం ఇందులో సాధ్యపడుతుంది.

## బద్రం దొర ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు.......





నిడదవోలు :కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేడవరపు బద్రందొర అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం పురవీదులలో మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఈదేశానికి , ప్రజలకు రాహుల్ గాంధీ గారు అవసరం ఉందని, దేశానికి రక్షణ,ప్రజలకు భద్రత ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిన్నం మురలీ కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భావన రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జి వి వి సత్యనారాయణ, పట్టణ యస్ సి విభాగం అధ్యక్షుడు పుచ్చకాయల వరప్రసాద్, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ నాగూర్, కాకి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవిన్యూ డే.....



తణుకు: తహశీల్దార్ అధ్యక్షతన శుక్రవారం తణుకు తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే ఘనంగా నిర్వహించారు రెవెన్యూ దినోత్సవం జరిపి రెవెన్యూ సర్వీసులను, రికార్డులను ప్రదర్శించారు. రెవెన్యూ సేవలను హాజరు అయిన రైతులు అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ వర్మ మాట్లాడుతూ బ్రిటిష్ వారు 20.06.1768 సం లో రెవెన్యూ బోర్డ్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ రోజు రెవెన్యూ దినోత్సవం గా ప్రభుత్వం అధికారికంగా గత ఏడాది ప్రకటించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు పదవి విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎన్. శ్రీదేవి,రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పి.గౌతమి, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




## ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ.....



తణుకు : శుక్రవారం వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు "ఫైలేరియా ఉధృతి నివారణా నిర్వహణా కిట్స్(మార్బిడిటి మేనేజ్మెంట్ డీజబిలిటీ ప్రివెన్షన్ కిట్స్) పంపిణీ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.ఎం.ఆర్.కిశోర్ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ శ్రీమతి విశ్వనాథం కృష్ణవేణి ప్రారంభించి, మాట్లాడుతూ "ఫైలేరియా వ్యాధి గ్రస్తులు ఈ ఫైలేరియా కిట్స్ ను సద్వినియోగం చేసుకుని ఎప్పటికపుడు శుభ్రం చేసుకోవాలని,ఫైలేరియా రహిత సమాజానికి కృషి చేయాలని" కోరారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.ఎం.ఆర్.కిషోర్ మాట్లాడుతూ "పి.హెచ్.సి.ద్వారా అందిస్తున్న వైద్య ఆరోగ్య సేవలను వివరించారు.రెండవ మెడికల్ డాక్టర్ కె. సాయి భవాని మాట్లాడుతూ"జ్వరం తో పాటు చంకల్లో గజ్జల్లో బిళ్ళ కడుతున్నట్లయితే విధిగా డాక్టర్స్ ను సంప్రదించాలని"కోరారు. స్థానిక నాయకులు రెడ్డి నరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ" డాక్టర్స్ ఇచ్చిన సూచనలను పాటిస్తూ, వారు అందించే సేవల వినియోగం ద్వారా ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని" కోరారు.సబ్ యూనిట్ ఆఫీసర్ గుడిమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ"ఫైలేరియా వ్యాధి ఇన్ఫెక్టెడ్ ఆడ క్యూలెక్స్ దోమకాటు వలన రావడానికి అవకాశం ఉందని,ఈ దోమ మురుగు నీటి నిల్వలలో గుడ్లు పెడుతుందని,ఇవ్వన్నీ దోమలుగా మారతాయని, అందువలన ఇంటి ఆవరణలోగానీ,పరిసరాల్లో గానీ మురుగు నీటి నిల్వలు ఉంటే వేస్ట్ ఇంజన్ ఆయిల్ చల్లుకోవాలని,మలేరియా, డెంగ్యూ,చికున్ గున్యా వ్యాధులను వ్యాప్తి చేసే దోమల పుట్టుకకు చెక్ పెట్టడానికి"ఫ్రైడే డ్రైడే"పాటించాలని కోరారు. ఫైలేరియా కంట్రోల్ యూనిట్ సూపర్వైజర్ కె.సత్యన్నారాయణ మాట్లాడుతూ"ఫైలేరియా కిట్ ను వినియోగ విధానాన్ని వివరించి, ప్రతి బుధవారం రాత్రి తణుకు ఫైలేరియా కంట్రోల్ యూనిట్ వద్ద నైట్ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు" తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సుంకర వెంకట్రావు, బి.సి.నాయకులు గుత్తుల రంగారావు,స్థానిక నాయకులు విశ్వనాథం శ్రీనివాస్, ఆర్.కేశవరావు,సి.హెచ్. ఓ.ఉదయలక్ష్మి,హెల్త్ సూపర్ సూపర్వైజర్ ఎ.శ్రీ రామమూర్తి, ఫార్మాసిస్ట్ జి.వి.సోమశేఖర్,హెల్త్ అసిస్టెంట్స్,విలేజ్ హెల్త్ సెక్రెటరీలు,ఎ.ఎం.ఎం.లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు కంప్యూటర్లు బహుకరణ.......






ఆచంట ::జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆచంట వేమవరం పాఠశాలకు సైబరాబాద్ రోటరీ క్లబ్, మరియు సత్యాపిసిని, వంశీ మన్నే, వి ఎస్ఎన్ మూర్తి కొచ్చేర్ల ఐటీ ఎంప్లాయ్స్ ద్వార పాఠశాలకు రెండు కంప్యూటర్లు బహుకరణ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుసూరి సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలకు నిత్య అవసరమైన కంప్యూటర్లు బహుకరించినందుకు అవి తీసుకురావడంలో ఎక్కువ కృషి చేసిన వి ఎస్ ఎన్ మూర్తి కొచ్చేర్ల వారికి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యా యేతర సిబ్బంది పాల్గొన్నారు

## పని గంటల పెంచుతూ మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ధర్నా....




తణుకు : పనిగంటలు ఎనిమిది నుంచి పది గంటలకు పెంచుతూ, రాత్రి సమయాల్లో మహిళలు విధులు నిర్వర్తించాలంటూ రాష్ట్ర మంత్రి మండలి చేసిన నిర్ణయం నిరసిస్తూ తణుకులో సిఐటియు, ఏఐటీయూసీ ధర్నా రాష్ట్ర మంత్రి వర్గం కార్మికుల పనిగంటలు ఎనిమిది నుంచి పది గంటలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం తక్షణం ఉపసంహరించు కోవాలని కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని అమలుచేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి పి.వి.ప్రతాప్ డిమాండ్ చేశారు. పనిగంటల పెంపు రాత్రి సమయాల్లో మహిళలు పనిచేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాల రాష్ట్ర వ్యాపిత పిలుపు మేరకు శుక్రవారం సిఐటియు,ఎఐటియుసి ఆధ్వర్యంలో తణుకు నరేంద్ర సెంటర్లో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా భీమారావు, ప్రతాప్ మాట్లాడూతూ కేవలం కార్మికులను కట్టు బానిసలను చేస్తూ సంపన్న బడా పెట్టుబడిదారులకు, కార్పోరేట్ లకు ఊడిగం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్నారన్నారు.పదిగంటలు పని చేయాలనడం, రాత్రి సమాయాల్లో మహిళలు విధులు నిర్వర్తించాలనడం అత్యంత దుర్మార్గమన్నారు.ఈ దుర్మార్గపు విధానాలకు పూనుకున్న కూటమి ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.కేంద్రంలో నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలు రద్దు చేసి కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లు తేగా రాష్ట్రంలో చంద్రబాబు పనిగంటలు పెంచుతూ, మహిళలు అర్ధరాత్రులు పనులు చేయాలంటూ కార్మికులకు తీరని ద్రోహం తలపెడుతున్నారన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ జూలై 9 న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామన్నారు.కార్మిక వ్యతిరేక విధానాలు వీడకపోతే కూటమి ప్రభుత్వాలకు కార్మికులు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు బొద్దాని నాగరాజు, ఎ. అజయకుమారి, గార రంగారావు, మందుల ముత్తయ్య, కొంబత్తుల రవికుమార్,వల్లూరి వెంకటేశ్వరరావు, హర్షవర్ధన్, బ్రహ్మాజీ, త్రిమూర్తులు,గిద్దా అన్నపూర్ణ, మార్లపూడి బర్న, బోడపాటి నారాయణ,అయ్యప్ప, నాగేంద్రకుమార్, కనకదుర్గ, కేతా శ్రీను, గోవిందరాజు, రాణి, అనంతలక్ష్మి, మందులియ్య, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి.....

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన...



ఏలూరు :మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యం ఉదయం పూట యోగాసనాలు సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. ప్రస్తుత యాంత్రికరణ జీవితంలో దీర్ఘకాలిక రుగ్మతల నుంచి ఉపశమనం లభించడానికి యోగ దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఎంపీ తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే యోగాసనాల సాధన చేయాలని, తద్వారా ఆయువు ప్రమాణాలు పెంచుకోవాలని ఎంపీ సూచించారు. యోగ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించేలా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014లో జరిగిన యూఎన్ ప్రసంగంలో చొరవ తీసుకున్నారని, దీనికి సంబంధించిన తీర్మానానికి ప్రపంచవ్యాప్తంగా విస్తృత మద్దతు లభించిందని ఎంపీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 177 దేశాలు దీనికి మద్దతు ఇచ్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. అనంతరం న్యూయార్క్, పారిస్, బీజింగ్, బ్యాంకాక్, కౌలాలంపూర్, సియోల్, ఢిల్లీతో సహా ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 21 జూన్ 2015న విజయవంతంగా నిర్వహించారని ఎంపీ తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని చరిత్రలో నిలిపేలా విశాఖపట్నం వేదికగా ఏర్పాట్లు చేసిందని ఎంపీ పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరు తమ వివరాలను ఈ క్రింద ఇచ్చిన సైట్లో నమోదు చేసుకోవాలని సూచించారు

## ప్రభుత్వ పథకాల ఇబ్బందుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్......



భీమవరం : జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లాలో రీ సర్వే పూర్తికాబడిన గ్రామాలలో జాయింట్ ఎల్.పి.ఎం ల కారణంగా ప్రభుత్వ పథకాలను పొందడంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారులి. రాష్ట్రంలో రీసర్వే పూర్తి కాబడిన గ్రామాలలో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన రైతులు అన్నదాత సుఖీభవ", "తల్లికి వందనం" మొదలైన ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందటంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, దీనికి పరిష్కారంగా ప్రభుత్వం ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ ను చేపట్టినదని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖ సబ్ డివిజన్ సేవ కొరకు నిర్ధారించిన రూ.500/-లు రుసుముకు మినహాయింపు ఇచ్చి కేవలం నామ మాత్రపు ధరఖాస్తు రుసుము రూ.50/- లను చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నిర్ణీత రుసుమును సంబందిత గ్రామ సచివాలయములో చెల్లించిన యెడల జాయింట్ పట్టాదారుల భూములను ఉచితముగా నబ్ డివిజన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సదుపాయము జూన్ 30 లోపుగా దరఖాస్తు చేసుకున్నవారికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. కావున, జాయింట్ పట్టాదారులుగా నమోదుకాబడిన రైతులు సబ్ డివిజన్ పొందుటకు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రియురాలిపై ప్రియుడు కత్తితో దాడి......

ఏలూరు : ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం కోడూరు గ్రామానికి చెందిన దొంగ సాయి(24) పాలిటెక్నిక్ చదివి ఖాళీగా ఉంటున్నాడు. ఇంటి సమీపంలో తమ్మిశెట్టి దేవి ప్రియ (22) గుడివాడ ఏఎన్నార్ కాలేజీలో ఎంబీఏ చదువుతుంది. గతంలో వీరు ప్రేమ వ్యవహారం పెద్దలకు తెలియడంతో ఇరువురిని మందలించారు ఎవరికి వారే మాట్లాడకుండా దూరంగా ఉంటున్నారు. గురువారం రాత్రి ఒంటరిగా ఉన్న దేవి ప్రియ వద్దకు వెళ్లి ప్రేమించకపోతే చంపేస్తానని కత్తితో ప్రియుడు సాయి బెదిరించాడు. కత్తి మెడపై తగిలింది. ఆమె కేకలు వేయడంతో పరారయ్యాడు. దేవి ప్రియ తల్లి పోలీసులకి ప్రేమించకపోతే చంపేస్తానని బెదిరించి కత్తితో దాడి చేశారని ఫిర్యాదు చేసింది. ముదినేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. గాయపడ్డ దివ్య గుడివాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ప్రమాదం ఏమీ లేదని వైద్యులు తెలిపారు.

## యోగాంధ్ర సరే....కూలీలకు చెల్లించవలసిన వేతనాల సంగతేంటి...






ఇరగవరం : యోగాంధ్ర సరే... కూలీలకు చెల్లించవలసిన ఉపాధి వేతన బకాయిలు సంగతి ఏంటి అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్ర రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధి హామీ పర్యటనలో భాగంగా ఇరగవరం మండలం సూరంపూడి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ మోడీకి మాటిచ్చాను అందుకు యోగా సక్సెస్ కావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఈ రాష్ట్రంలో ఉన్న ఉపాధి కూలీలకు పని దినాలు పెంచి వేతనాలు పెంచుతామని కూలీలు సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వీరభద్రరావు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన ఇచ్చిన హామీ అమలు చేయడానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ఆయన విమర్శించారు. యోగ నిర్వహించడంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ ఉపాధి కూలీలకు చెల్లించవలసిన వేతన బకాయిలపై ఎందుకు శ్రద్ధ చూపడం లేదని ఆయన ఆరోపించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో 2005 నుండి అమలు అవుతున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు దూరం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను కూలీలందరూ ఐకంగా తిప్పి కొట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు అంక రాణి. బొల్ల మౌనిక. మట్ట వెంకటలక్ష్మి. బొల్ల పద్మ. ఆరేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు బళ్ళ చిన వీరభద్ర రావు

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవిన్యూ దినోత్సవం.




ఉండ్రాజవరం,: తల్లి గర్భం నుండి శిశువు భూమి మీదకు వచ్చినప్పటి నుండి చివరి శ్వాస వరకు ప్రతి వ్యక్తికి రెవెన్యూ శాఖతో సంబంధం బాంధవ్యాలు ముడిపడి ఉంటాయని తహసిల్దార్ కనకదుర్గ అన్నారు. శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. ప్రజలకు అవసరమైన అన్ని సేవలు రెవెన్యూ సిబ్బంది పక్రమంగా అందించాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల పదవీ విరమణ చేసిన విఆర్ఓ లు కెవి సత్యనారాయణ, బి బంగారు రాజు లను శాలువా కప్పి, సన్మానించారు. దీంతోపాటు రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ పనులలో ప్రతిభ కనపరచిన సూర్యారావు పాలెం, వడ్లూరు, వేలివెన్ను, సత్యవాడ వీఆర్వో లకు, సత్యవాడ, తాడిపర్రు వీఆర్ఏ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత.




ఉండ్రాజవరం, : ఎంపీపీ స్కూల్ నం 2. విద్యార్థులకు ఐసిఐసిఐ తణుకు బ్రాంచ్ నుండి తెల్ల నోటు బుక్కులు, సింగల్ రూల్ బుక్కులు, పలకలు, తెలుగు, ఇంగ్లీషు కాపీ పుస్తకాలు, పెన్సిల్ లు, రబ్బర్లతో కూడిన 3000/- విలువ గల విద్యా సామాగ్రి అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ వి ప్రసాద్ రావు తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎన్ వి కె ఫణి ఠాగూర్, చీఫ్ మేనేజర్ కె శ్రీనివాసరావు, సిబ్బంది ఉపాధ్యాయులు ఎం సుధాకర్ లు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత మృతి, కేసు నమోదు.



ఉండ్రాజవరం, : వివాహిత మహిళ ఉరేసుకుని మృతి చెందిన సంఘటన ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, మోర్త గ్రామానికి చెందిన మృతురాలు పుల్లూరి సంధ్య (22), భర్త నాగేశ్వరరావు ల మధ్య జరిగిన గొడవలో మనస్థాపానికి గురై, భర్త ఇంట్లో లేని సమయంలో, శుక్రవారం ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. నిడదవోలు మండలం మునిపల్లి గ్రామానికి చెందిన సంధ్య, మండలంలోని మోర్త కు చెందిన నాగేశ్వరరావు తో 2020 లో వివాహమైంది, వీరికి 3,4 సంవత్సరాల వయసు కలిగిన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి తండ్రి కారింకి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# అక్రమ మైనింగ్ పై కఠిన చర్యలు తప్పవు



వరదయ్యపాలెం,: అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ చేపట్టి, రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. వరదయ్యపాలెం మండలంలో మైనింగ్ అధికారులు పలుచోట్ల తనిఖీ నిర్వహించారు. మైనింగ్ చట్టాలను ఉల్లంఘిస్తూ భూములను విక్రయించి అక్రమ మైనింగ్ కు దారి తీసిన భూస్వాములు,అలాగే అటువంటి భూములను కొనుగోలు చేసి మైనింగ్ జరిపిస్తున్న వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంపై,పర్యావరణంపై దీని ప్రభావం తీవ్రంగా ఉండడంతో,ఇలాంటి అక్రమ కార్యకలాపాలను సహించేది లేదని అధికారులు తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి, అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్న యంత్రాలను సీజ్ చేసినట్టు సమాచారం. భవిష్యత్ లో ఈ రకమైన చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకుండా జాగ్రత్త పడాలని, లేకపోతే శిక్ష నుంచి తప్పించుకునే వీలుండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో,రెవిన్యూ, పంచాయతీ రాజ్,పోలీస్,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తల్లికివందనంతో చరిత్ర సృష్టించిన నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు

### - తెలుగునాడు విద్యార్థి సమైక్య



కర్నూలు : తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టి ఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లి కి వందనం పథకం ద్వారా అక్షరాల 8,745 కోట్ల రూపాయల ను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్ లో జమ చేస్తూ లక్షలాది విద్యార్థుల కు ఊరటనందించారు. గత ప్రభుత్వం లో కేవలం 36 లక్షల మందికే అమ్మ ఒడి అందిస్తే నేడు కూటమి ప్రభుత్వం 67 లక్షల మందికి అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ కి విద్యా శాఖా మంత్రి నారా లోకేశ్ కి టి ఎన్ ఎస్ ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు జిల్లా అధికార ప్రతినిధి బోయ తేజ ఆదోని నియోజకవర్గ అధ్యక్షులు బెస్త జయ సూర్య ప్రధాన కార్యదర్శి బల్లెక్కలు సూర్య మరియు విద్యార్థినులు పాలాభిషేకం నిర్వహించి కుటుంబం లో ఎంత మంది విద్యార్థులు ఉన్న అందరికి ఈ పథకం అమలు చెయ్యడం తో హర్షం వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి 66వ జన్మదినం పురస్కరించుకుని విద్యార్థులు కేకు కట్ చేసి జన్మదినాన్నీ జరుపుకున్నారు. అనంతరం కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చెయ్యనటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్య వ్యవస్థ ను బలోపేతం చేస్తూ కేజీ నుండి పీజీ దాకా అనేక సంస్కరణలు చేపడుతూ రాష్ట్రం లో విద్యార్థి యువజనలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. మెగా డిఎస్సీ విడుదల చేస్తూ మరియు టాటా, విప్రో, ఇన్ఫోసిస్,ఎల్జీ,ఇలా అనేక కంపెనీల ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పనలో భాగంగా యువత కు ఉపాధి అవకాశాలు కల్పించే బృహత్కర సంకల్పం ప్రభుత్వం పూనుకుంది. దార్శనికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచం లో ఆంధ్ర ప్రదేశ్ ను మేటి స్థానం లో నిలపెడతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదోని నియోజకవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు రవి కుమార్,నూర్,శశి,వికాస్ రఘు,మౌనేష్,ఖదీర్,రసూల్,మనోజ్,ధనుంజయ,ఆకాష్ మరియు టి ఎన్ ఎస్ ఎఫ్ మహిళా కమిటీ నాయకురాలు పాల్గొన్నారు

## శ్రీసిటీని సందర్శించిన ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ

### – పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం

### – విద్యుత్ వినియోగం, సరఫరా సమస్యలపై సమీక్ష




శ్రీసిటీ, ఏపీ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (ఏపీఎస్పీడీసీఎల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావ్ శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కాకర్ల గురవయ్య ఏపీ ట్రాన్స్కో డైరెక్టర్ (టెక్నికల్) జె.వెంకటేశ్వరరావుతో కలసి వచ్చిన స్థానిక బిజినెస్ సెంటర్ లో విద్యుత్ సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల విద్యుత్ వినియోగం, సరఫరా సమస్యలపై సమీక్ష చేశారు. పరిశ్రమల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన విద్యుత్ అంతరాయం, వోల్టేజ్ సమస్యలు, అప్రకటిత విద్యుత్ కోతలు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంబంధిత సమస్యలపై చర్చించారు. చర్చకు వచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పరిశ్రమల లోపల తరచుగా విద్యుత్ వ్యవస్థల నిర్వహణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తద్వారా ప్రస్తుతం ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఉత్పన్నం కాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. టెక్నికల్ విభాగానికి చెందిన విద్యుత్ అధికారులు మాట్లాడుతూ పరిశ్రమలు ఉపయోగించే విద్యుత్ వ్యవస్థలు, విధానాలలో తలెత్తే కొన్నిలోపాలను వివరించడంతో పాటు చేయాల్సిన చేయకూడని పనులను సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు విద్యుత్ అధికారులకు శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ పరిశ్రమలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు విని, వాటి పరిష్కారం కోసం ఆయన చూపుతున్న ఆసక్తి, సులభతర వ్యాపారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోందన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ తీసుకుంటున్న వినూత్న చర్యలు తప్పక సత్ఫలితాలు ఇస్తాయన్నారు. విద్యుత్ అంతరాయాలు మరియు ప్రమాదాలను నివారించడానికి, పవర్ ఇన్‌స్టాలేషన్ ప్రక్రియలో సరైన కాంట్రాక్టర్లు, నాణ్యమైన పరికరాలను ఎంపిక చేసుకోవాలని పరిశ్రమ వర్గాలకు ఆయన పిలుపునిచ్చారు. సమావేశానికి విచ్చేసిన అధికారులు, ప్రతినిధులకు సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ ఎలక్ట్రికల్ హెడ్ డి.ఎన్.రెడ్డి, ఈ సమావేశం ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు. సమస్యలను దృష్టికి తెచ్చి, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు.

## సనాతన ధర్మ పరిరక్షణ

## అందరి బాధ్యత :- డా " మల్లు వెంకటరెడ్డి

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



(తుగ్గలి :- భారతీయ సనాతన ధర్మాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన తుగ్గలిలోని సీతారాముల ఆలయంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో అత్యంత వైభవంగా ముగిశాయి. ఈసందర్భంగా అర్చకుడు ఓంకారప్ప గ్రామానికి చెందిన పలువురు మహిళలచె సామూహిక కుంకుమార్చనలు చేయించి, మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఆవు కి పసుపు కుంకుమ పూలతొ గోపూజ చేసి, మంగళహారతి ఇచ్చి, గో ప్రదక్షిణలు చేశారు. మూడు రోజులపాటు డాక్టర్ దేవి దయానంద సింగ్ శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్థానిక భజన మండలి వారు భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదండరాముడు, ఓంకారప్ప, గంగాధర్, ఈశ్వరప్ప, వడ్డే గంగాధర్, పోతురాజు వెంకటేష్, కోదండ రాముడు, లక్ష్మన్న గ్రామానికి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మౌంటెస్సోరి స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

### పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ



కర్నూలు : అడ్మిషన్స్ కొరకు ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహిస్తూ, ఫీజుల దోపిడీ చేస్తున్న మౌంటెస్సోరి, ఇండస్ పాఠశాలపై చర్యలు చూసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్ డిమాండ్ చేశారు. కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు డీఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తూ ధనమే ధ్యేయంగా ఫీజుల దోపిడి చేస్తున్న మౌంటెస్సోరి, ఇండస్ పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాల్సినటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలు నేడు నగరంలో ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తూ అడ్మిషన్లు చేసుకుంటూ నర్సరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కూడా పరీక్షల ఒత్తిడి తీసుకొస్తున్న మౌంటెస్సోరి, ఇండస్ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో అంగట్లో సర్కుల్లాగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, టై లు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. ఫీజులు విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారని అన్నారు. కావున తక్షణమే విద్యాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు అస్లాం భాష, రవి తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

### అన్ని రంగాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,




అనంతపురం, : ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్ లో ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే యోగాంధ్ర జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఇందులో దాదాపు 5 వేల మంది పాల్గొనేలా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పిటిసి గ్రౌండ్ లోకి ప్రజలు వచ్చి వెళ్లేందుకు వీలుగా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రౌండ్లో గ్రిడ్లను ఏర్పాటు చేసి అక్కడ గ్రిడ్ ఇన్చార్జిలను నియమించాలని, 25 మంది చొప్పున ఒక గ్రిడ్ ఏర్పాటు చేయాలని, దాదాపు 200 వరకు గ్రిడ్ లు ఏర్పాటు చేయాలని, గ్రిడ్ ఇన్చార్జికి ప్రజలకు అందించేందుకు సర్టిఫికెట్స్, టీషర్ట్స్, క్యాప్స్ అందించాలని సూచించారు. డిఆర్వో, డిఆర్డిఏ పిడి, డిఎంహెచ్ఓ వెన్యూ ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేసుకొని వారికి ఏం చేయాలి అనేది తెలియజేయాలన్నారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని లైవ్ లింక్ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి స్నాక్స్, తాగునీరు అందించేందుకు వీలుగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిటిసి గ్రౌండ్ లో ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేపట్టాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 6,002 వెన్యూ ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని, జిల్లాలో 23 లక్షల మంది జనాభా ఉండగా, 10 లక్షల 88 వేల మంది వరకు రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో వారంతా ఉత్సాహంగా పాల్గొనాలని, యోగా చేయడం వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, వారి ఆరోగ్యం బాగుంటుందన్నారు. శనివారం రోజు రికార్డు స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేశారని, జిల్లా కార్యక్రమాన్ని కూడా 5 వేల మందితో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో రిజిస్ట్రేషన్ లో అనంతపురం జిల్లా ఆరవ స్థానంలో ఉందన్నారు. శనివారం ఉదయం గంటసేపు జరిగే ఈ కార్యక్రమానికి డెంటల్ డాక్టర్లు, మెడికల్ డాక్టర్లు, జర్నలిస్టులు, విద్యార్థులు, ఎన్జీవోలు, పతంజలి సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు వారి సచివాలయ పరిధిలో యోగా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా యోగంగా కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 లక్షల మందిని భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పిటిసి గ్రౌండ్ లో నిర్వహించే కార్యక్రమంలో యోగాంధ్ర కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేయపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డీఎస్పీ శ్రీనివాసరావు, డిఆర్డీఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, లాల్యానాయక్, ఎస్ఐసి జిల్లా అధికారి భారతి, బిసి వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిప్యూటీ కమిషనర్ పావని, తహసిల్దార్ హరికుమార్, నగర పాలక సంస్థ షాకీర్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాసులు నాయుడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు నింపాలన్నదే నా కర్తవ్యం

### అభివృద్ధిలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని

### రాష్ట్రంలో ఒక మోడల్ గా తీర్చిదిద్దుతాం

### బుక్కపట్నం , ఎనుముల పల్లి చెరువు కట్టపై జంగిల్

### క్లియరెన్స్ పనులను ప్రారంభించిన

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి: పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతోపాటు 2 రిజర్వాయర్లను నింపడమే నా కర్తవ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని అన్ని చెరువులను వచ్చే మూడేళ్లలో కృష్ణా జలాలతో నింపుతామన్నారు. అంతకు ముందుగానే చెరువుల కరకట్లను పటిష్టం చేసే విధంగా సాగునీటి కాలువలను మరమ్మత్తులు చేపట్టే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. బుక్కపట్నం చెరువు కట్టపై రూ.13.43 లక్షలతో ,పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుముల పల్లి వద్ద రూ.2.09 లక్షలతో మంజూరైన జంగిల్ క్లియరెన్స్, కాలువ మరమ్మత్తు పనులను శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెరువు కరకట్ట మరమ్మత్తుల కోసం కోటి రూపాయలతో ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని ప్రస్తుతం 13.43 లక్షలు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి రంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులను ఈ మూడేళ్లలో నింపే కార్యక్రమానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులను నింపి ఈ పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ అత్యంత కరువు ప్రాంతమైన సత్యసాయి జిల్లాను సస్య శ్యామలం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్రంలోనే పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానం లో నిలుపుతారనే నమ్మకం ఈ ప్రాంత ప్రజల్లో బలంగా ఉందని పేర్కొన్నారు. దేశంలో జై సల్మేర్ తరువాత అత్యంత కరువు ప్రాంతం ఈ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొత్తగా ఏర్పడిన సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 17 సార్లు కరువు వచ్చిందని గుర్తు చేశారు. వెయ్యి అడుగులు తవ్విన నీరు లభించని పరిస్థితిని ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 లో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చిన అపర భగీరథుడని కొనియాడారు. 2014 నుంచి 2019 వరకు ఫేస్ 1 ఫేస్ 2 కింద కాల్వపనులు పూర్తిచేసి చెరువులకు నీళ్లు పారించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన అప్పటి వైసిపి ప్రభుత్వం కనీసం ఒక చుక్క నీరు చెరువులకు తీసుకురాలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. మరి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, సత్యసాయి జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు రూ. 400 కోట్లతో హంద్రీ నీవా కాలువ వెడల్పు పనుల కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమానికి ముందుగా కాలువ గట్లు చెరువుల కరకట్ట కాలువ నిర్మాణాలు పటిష్టం చేయడానికి బుక్కపట్నం చెరువు కట్టపై 13.43 , ఏనుముల పల్లి చెరువు కాలువ పనులకు రూ.2.09 లక్షల తో తొలి విడతగా మంజూరైన రూ 15 .52 లక్షలతో అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. వీటి పనులు పూర్తయితే అన్ని చెరువులకు నీళ్లు తీసుకొచ్చి పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు. నియోజకవర్గంలో ఒకవైపు సంక్షేమం తో పాటు అభివృద్ధి పనులు ,సాగునీటి పనులు సాగుతున్నాయని గుర్తు చేశారు. అనంతరం ఎనుములపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర ఆలయం, మరియు శివాలయంలో మాజీ మంత్రి తోపాటు , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఆలయ పూజలు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పుట్టపర్తి అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ ,టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ , బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్, మల్లిరెడ్డి, వలిపీ శ్రీనివాసులు, సాగునీటి సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ , ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు,తెలుగు మహిళా నాయకురాలు యశోద రాయుడు , భాగ్య ,మాధవీ , గంగాధర్ , శ్రీనివాసులు , నాయుడు,సురేష్ ,కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సొంత బాబాయ్ ని రప్పా రప్పా కోసింది చాల్లేదా

### ఇప్పుడు కార్యకర్తలను కూడా

### రెచ్చగొడుతున్నావా జగన్

### జగన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ

### ఎమ్మెల్యే పరిటాల సునీత

### రాప్తాడు నియోజకవర్గ టీడీపీ సంస్థాగత

### ఎన్నికల కమిటీ సమావేశం

### పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు

### ఉంటాయన్న పరిశీలకులు

### మా కోసం పని చేసిన వారిని ప్రాణం

### ఉంతవరకు మరచిపోమన్న సునీత



రాప్తాడు :సొంత బాబాయ్ ని బాత్ రూంలో రప్పా రప్పా కోసింది చాలక ఇప్పుడు కార్యకర్తలను కూడా రెచ్చగొడుతున్నాడంటూ వైసీపీ అధినేత జగన్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత విరుచుకుపడ్డారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానంలో రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల నియామక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిశీలకులు ఆదోని కృష్ణమ్మ, మస్తాన్ యాదవ్, మంగలి ఆదినారాయణలు పాల్గొన్నారు. ఈసమావేశానికి ఆరు మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అన్ని మండల, గ్రామ స్థాయి నాయకులతో చర్చించి.. కేఎస్ఎస్, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు నియామకం చేపట్టారు. అన్ని పదవులకు ఏకగ్రీవంగా ఎంపిక జరిగింది. ఇంకనూ నియోజకవర్గంలోని మొత్తం గ్రామ కమిటీలలో కొన్ని, మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలు ఎంపిక చేయాల్సి ఉంది. ఆత్మకూరు మండల అధ్యక్షునిగా బోయ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా నరసింహ చౌదరి, అనంతపురం రూరల్ మండల అధ్యక్షునిగా జింకా సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శెక్షావలి నాయుడు, రాప్తాడు మండల అధ్యక్షునిగా కురుబ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శిగా దగ్గుబాటి శ్రీనివాసులు, కనగానపల్లి మండల అధ్యక్షునిగా యాతం పోతలయ్య, ప్రధాన కార్యదర్శిగా పతకమూరి ఆంజనేయులు, రామగిరి మండల అధ్యక్షునిగా కురుబ సుధాకర్, చెన్నేకొత్తపల్లి మండల అధ్యక్షులుగా ముత్యాల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్యాలప్పను ఎంపిక చేశారు... ఈ సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. రాప్తాడు నియోజకవర్గం మిగిలిన నియోజకవర్గాలకు భిన్నం అని.. ఇక్కడ సైకో ప్రకాష్ రెడ్డి సోదరులు ప్రజల్ని, పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. చివరకు మహిళలని కూడా చూడకుండా కేసులు పెట్టించారన్నారు. ఎవరైనా మాట్లాడితే కేసులు లేదంటే దాడులు చేసే వారన్నారు. చాలా మంది సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని కూడా పార్టీ కోసం నిలబడ్డారన్నారు. అలాంటి వారిని ప్రాణం ఉన్నంత వరకు మర్చిపోమన్నారు. వీరందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. చాలా గ్రామాల్లో పార్టీ కోసం పని చేసే వారికి ఆర్థికంగా లబ్ధి చేకూరే విధంగా కొన్ని పనులు చేశామన్నారు. ఇంకా చాలా మందికి చేయాల్సి ఉందని.. ఎవర్నీ మర్చిపోలేదన్నారు. అయితే ఇటీవల కాలంలో వైసీపీ నాయకులు నియోజకర్గంలో చేస్తున్న అలజడులు, దుష్ప్రచారాలను ఖండించడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. మనలో మనం మాట్లాడుకోవడం కాదని.. వైసీపీని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కొంత మంది పార్టీలో ఉంటూ ఇక్కడి సమాచారాన్ని బయటకు పంపుతున్నారని.. ఇలాంటి వారిని ఉపేక్షించమన్నారు. అలాగే టీడీపీలో ఉంటూ వైసీపీతో దోస్తీ చేస్తున్నారని.. వారి మధ్య బంధుత్వం ఉంటే అది వేరు కానీ.. పార్టీ పరంగా కుమ్మక్కై రాజకీయాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. తాము తప్పు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దండిస్తారని.. అలాగే మీరు తప్పు చేస్తే దండించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. రెండు రోజుల క్రితం వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యల మీద ఎమ్మెల్యే సునీత తీవ్రంగా స్పందించారు. వైసీపీ అధికారంలోకి వస్తే గంగమ్మతల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టుగా రప్పా రప్పా నరుకుతామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటలు ఇవేనా అంటూ నిలదీశారు. మీ బాబాయ్ ని ఇలా నరికింది చాలక ఇప్పుడు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఈ వాఖ్యలతో రెచ్చిపోయి ఏమైనా చేస్తే టీడీపీ నాయకులు కూడా ప్రతి దాడులు చేస్తారని.. అప్పుడు అందరి మీద కేసులు పడతాయన్నారు. అమాయకమైన కార్యకర్తల్ని జైళ్లు, కోర్టుల చుట్టూ తిరిగేలా చేస్తారా అంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీరియస్ గా తీసుకోవాలని.. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించకపోతే సమాజంలో చాలా అనర్థాలు ఉంటాయన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చిన్న వాట్సప్ మెసేజ్ లు చేస్తే.. పోలీసులు తీసుకెళ్లి బట్టలూడదీసి కొట్టారని.. బూతులు తిట్టిన విషయాన్ని ఏ కార్యకర్త మర్చిపోలేదన్నారు. కాబట్టి ఇలాంటి వారికి అవకాశం ఇవ్వొద్దని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే సునీత కోరారు. మరోవైపు పరిశీలకులు ఆదోని కృష్ణమ్మ, మస్తాన్ యాదవ్, మంగలి ఆదినారాయణలు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ చాలా బలంగా ఉందని.. ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలో ఇంకా పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఇక్కడ కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు...



# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు






దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**


వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు బ్యాక్టీరియా కూడా పారిపోతుంది




మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ల సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్లు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్లను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్లు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్లకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ల నుండి రక్తం కారడం, చిగుళ్లలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్ కె, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్లకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ల వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్లు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రోటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. దానితో చిగుళ్లలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి. నోటి ఆరోగ్యం బాగుండాలంటే కేవలం బ్రష్ చేయడం, మౌత్ వాష్ వాడటంతో సరిపోదు. మంచి ఆహారపు అలవాట్లు కూడా చాలా ముఖ్యమైనవి. పైన చెప్పిన పదార్థాలను వీలైనంత వరకు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు ఆరోగ్యంగా, బలంగా ఉంటాయి.

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిలు కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుండి సహజ నూనెలు తొలగిపోతాయి. అందువల్ల వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుండి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ భలేగా పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి



చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకు జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి జుట్టు సమస్యలకు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లగాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరునటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! బీప్యా వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది. చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకు జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు.

# ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..! అలసట ఎక్కడికో ఎగిరిపోతుంది..!




పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుంచి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్లకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్లు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ బి1, బి2, బి3, బి5, బి6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇది జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచిది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

# బాదం ఎక్కువగా తింటున్నారా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



బాదం పప్పు చాలా మంచి పోషకాలు ఉన్న ఆహారం. దీనిలో ఉండే విటమిన్లు, మినరల్స్, మంచి కొవ్వుల వల్ల శరీరానికి శక్తి వస్తుంది. ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. అయితే ఏ ఆహారాన్నైనా ఎక్కువగా తింటే మంచిది కాదు.. కొన్ని సమస్యలు రావచ్చు. ముఖ్యంగా బాదం పప్పును ఎక్కువ తింటే కొన్ని చెడు ప్రభావాలు తప్పవు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. బాదం ఎక్కువగా తినడం వల్ల కొందరికి అలర్జీలు రావచ్చు. దీనిలో ఉండే ప్రోటీన్లు, నూనె పదార్థాలు శరీరానికి సరిపడకపోతే దద్దుర్లు, చర్మంపై ఎరుపు రంగు మచ్చలు, అలర్జీ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. బాదం పప్పులో కొంతవరకు నూనె ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఎక్కువ తింటే జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. ఇది కొన్నిసార్లు కడుపు నొప్పి, వాంతులు లేదా వికారం లాగా కనిపించవచ్చు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఎక్కువ తింటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా ఉండవచ్చు. బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దానితో పాటు కొవ్వు పదార్థాలు వీటిలో ఉన్నాయి. ఒక పరిమితికి మించి తింటే శరీరంలో ఎక్కువ కేలరీలు చేరి కొవ్వుగా పేరుకుపోయే అవకాశం ఉంది. ఇది చాలా కాలానికి బరువు పెరగడానికి కారణమవుతుంది. బాదం పప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువగా తింటే ఇది అరుగుదలకు మంచిది. కానీ ఎక్కువగా తింటే గ్యాస్ రావడం, కడుపు బరువుగా ఉండటం, కడుపు నిండిన ఫీలింగ్ వల్ల అసౌకర్యం కలగడం లాంటి సమస్యలు వస్తాయి. ఫైబర్ త్వరగా అరక్కపోవడం వల్ల ఈ రకమైన సమస్యలు ఉంటాయి. బాదంలో ఆక్సలేట్స్ అనే పదార్థాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఎక్కువైతే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు బాదం ఎక్కువగా తినడం మానుకోవడం మంచిది. బాదం తొక్కతో తినడం వల్ల లేదా సరిగ్గా శుభ్రం చేయని బాదాలు తినడం వల్ల శరీరంలో సైనైడ్ వంటి హానికరమైన పదార్థాలు చేరే ప్రమాదం ఉంది. ఇది తక్కువగా ఉన్నా ఎక్కువగా తినడం వల్ల శరీరంపై చాలా కాలం పాటు ప్రభావం చూపవచ్చు. బాదం ఆరోగ్యానికి కచ్చితంగా మంచిది. కానీ ఎక్కువగా తింటే శరీరానికి హానికరమే. రోజుకు 5 నుంచి 6 బాదం పప్పులు మాత్రమే మితంగా తీసుకోవడం మంచిది.

# ఈ పండు అన్ని సమస్యలకు పరిష్కారం..! తిని మస్తు లాభాలు పొందండి..!



పైనాపిల్ అనేది తీపి రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది తినడం వల్ల శక్తి లభిస్తుంది. ఆరోగ్య నిపుణుల మాట ప్రకారం ఈ పండు ఎన్నో సమస్యలను పరిష్కారంగా మారుతుంది. రోజూ కొంతమేర తినడం వల్ల ఆరోగ్యపరంగా మంచి మార్పులు కనపడతాయి. గుండె ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. పైనాపిల్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండే అవకాశం పెరుగుతుంది. ఇది గుండె పని తీరును సమతుల్యంగా ఉంచే విధంగా పని చేస్తుంది. గుండె బలహీనత తగ్గి శక్తి పెరగడానికి సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ గుండె బలంగా ఉండటం అవసరం కాబట్టి ఈ పండు ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ సరిగా లేకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పైనాపిల్ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగవుతుంది. ఇందులో ఉండే ఎంజైములు ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడతాయి. గ్యాస్, కడుపు బరువుగా ఉండటం వంటి సమస్యలు తగ్గుతాయి. రోజూ తక్కువ మోతాదులో ఈ పండును తినడం మంచిది. మన శరీరాన్ని రక్షించే రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. పైనాపిల్ తినడం వల్ల శరీరం తక్షణం వేడి, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుంచి బయటపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత ఎముకలు బలహీనపడుతుంటాయి. పైనాపిల్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఇది దినచర్యలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ. ఇందులో ఉండే మాంగనీస్ అనే ఖనిజం ఎముకల నిర్మాణంలో కీలకంగా పని చేస్తుంది. ఈ పండు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పైనాపిల్ తక్కువ క్యాలరీలు కలిగి ఉండటం వల్ల ఈ పండును తిన్నా బరువు పెరగరు. పైగా ఇది తీపి రుచి కలిగినప్పటికీ ఆరోగ్యానికి హాని చేయదు. ఎక్కువ నీటిశాతం ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీని వల్ల ఆకలిని తగ్గించుకోవచ్చు. చర్మం మెరవాలంటే సరైన పోషణ అవసరం. పైనాపిల్ తినడం వల్ల చర్మం ప్రకాశవంతమవుతుంది. ముడతలు తగ్గుతాయి. ఈ పండు పొడిబారిన చర్మానికి తేమను అందిస్తుంది. పింపుల్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం దీనిని ఆహారంలో చేర్చడం మంచిది. పైనాపిల్ గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, ఎముకలు, బరువు నియంత్రణ, చర్మం వంటి అనేక భాగాలకు మేలు చేస్తుంది.

## మార్కెట్ కుప్పకూలడం ఖాయం.. వాటిపైనే పెట్టుబడి పెట్టండి! రాబర్ట్ కియోసాకి వార్నింగ్




రచయిత రాబర్ట్ కియోసాకి ఈ వేసవిలో “చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్” సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. స్టాక్‌లు, బాండ్లకు బదులుగా బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ నుండి దూరంగా ఉండి, స్వావలంబన పొందడంపై ఆయన దృష్టి సారించారు. అత్యధికంగా అమ్ముడైన వ్యక్తిగత ఫైనాన్స్ పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి “చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్” ఈ వేసవిలో ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పెట్టుబడిదారులను స్టాక్‌లు, బాండ్ల నుండి బయటకు వెళ్లి బంగారం , వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులల్లో పెట్టుబడి పెట్టుకోవాలని కోరారు. ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. “నేను హెచ్చరించలేదని చెప్పకండి. నా పుస్తకం రిచ్ డాడ్స్ ప్రాఫసీ (2013)లో ఊహించినట్లుగా చరిత్రలో అతిపెద్ద క్రాష్ రాబోతోంది. క్రాష్ సమయం ఇప్పుడు, ఈ వేసవి అంతా ఉంటుందని నేను భయపడుతున్నాను.” “స్టాక్, బాండ్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు లక్షలాది మంది, ముఖ్యంగా నా తరం బూమర్లు తుడిచిపెట్టుకుపోతారు” అని కియోసాకి హెచ్చరించారు. అదే సమయంలో “ముందుకు సాగే లక్షలాది మంది చాలా ధనవంతులు కావచ్చు, మీకు తెలిసినట్లుగా.. మీరు చాలా ధనవంతులు అయ్యే వారిలో ఒకరిగా ఉండాలని నేను కోరుకుంటున్నాను” అని పేర్కొన్నారు. ఈ తిరోగమనం ఈక్విటీలు, బాండ్లకే పరిమితం కాదని కియోసాకి అన్నారు. “ఈ వేసవిలో, స్టాక్, బాండ్, రియల్ ఎస్టేట్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు%ా% బిలియన్ల మంది బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల వైపు చూస్తారు” అని ఆయన రాశారు. కాగితపు పెట్టుబడుల కంటే భౌతిక ఆస్తులకే తన ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ.. రేపు నేను నా స్థానిక బంగారం, వెండి డీలర్ వద్దకు వెళ్లి నిజమైన వెండిని కొనుగోలు చేస్తానని అన్నారు. కియోసాకి తన అనుచరులను తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. “వెండి ధర ఔన్సుకు దాదాపు 35 డాలర్లుగా ఉంది, అంటే ప్రపంచంలో ఎక్కడైనా దాదాపు ప్రతి ఒక్కరూ.. ధనవంతులు అయ్యే అవకాశం ఉంది.. లక్షలాది మంది పేదలు అవుతారు.” “రేపు మీరు ఏమి చేయబోతున్నారు.. ధనవంతులు అవుతారా లేదా పేదవారు అవుతారా? దయచేసి ధనవంతులు కావడానికి ఎంచుకోండి. జాగ్రత్తగా ఉండండి.” అని అన్నారు. సాంప్రదాయ ఆర్థిక వ్యూహాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిస్తూ, ఆస్తుల సేకరణ వ్యవస్థాపకత ద్వారా వ్యక్తులు స్వావలంబన పొందాలని ఆయన కోరారు.

## ఓర్నాయనో.. మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే



ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్ ధరపై రూ.10 మేర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,02,100లుగా ఉంది.

### ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,13,100లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,180 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,910లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,100 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,330, 22 క్యారెట్ల ధర రూ.91,060 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,02,100లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,100లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100 లుగా ఉంది.

ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## ప్రయాణికులకు ఆ బీమాతో ఎంతో ధీమా.. టూర్స్ వెళ్లే వారికి ఎంతో భరోసా



ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో ప్రయాణ సమయాన్ని తగ్గించుకునేందుకు చాలా మంది విమాన ప్రయాణాన్ని ఇష్టపడుతున్నారు. అయితే అనుకోని సందర్భాల్లో ఈ ప్రయాణాల్లో చాలా ప్రహసనానికి గురికావాల్సి ఉంటుంది. కానీ విమాన టిక్కెట్ కొనుగోలు సమయంలో చిన్న టిప్ పాటిస్తే ప్రయాణ సమయంలో మనకు కలిగిన నష్టాన్ని కవర్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు టిక్కెట్ బుకింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం. దేశీయ లేదా అంతర్జాతీయ గమ్యస్థానాలకు ప్రయాణాలను ప్లాన్ చేస్తున్నప్పుడు చాలా మంది భారతీయ ప్రయాణికుల మనస్సుల్లో ప్రయాణ బీమాను కొనుగోలు చేయాలనే ఆలోచన చాలా అరుదుగా వస్తుంది. బడ్జెట్ పరిమితుల కారణంగా వారు తరచుగా దీనిని భరించలేని లగ్జరీగా భావిస్తారు. అయితే వాతావరణ మార్పుల నేపథ్యంలో విమానం క్యాన్సిల్ అయితే మనకు కలిగే నష్టాన్ని బీమా ద్వారా భర్తీ చేసుకోవచ్చని నిపుణులు వివరిస్తున్నారు. ప్రయాణ బీమా సాంప్రదాయకంగా వైద్య అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, సామగ్రి లేదా పత్రాల నష్టాన్ని కవర్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో వాతావరణ సంబంధిత అంతరాయాల సమయంలో ప్రయాణ బీమా ప్రాముఖ్యతను చాలా మంది ఎక్కువగా పరిశీలిస్తున్నారు. ప్రతికూల వాతావరణంతో సహా వివిధ కారణాల వల్ల విమానాలు రద్దు చేసే అవకాశం ఉంటుంది. అందువల్ల ట్రిప్ రద్దు లేదా ఆలస్యం వంటి పరిణామాలను ప్రయాణ బీమా కవర్ చేస్తుందని నిపుణులు చెబుత్తున్నారు. అలాగే ప్యాకేజీ ట్రిప్‌లలో టూర్ ఆపరేటర్లు రద్దు చేసిన వాటిని చాలా పాలసీల కింద తిరిగి పొందలేమని కూడా వివరిస్తున్నారు. వరదలు లేదా భారీ వర్షం వంటి తీవ్రమైన వాతావరణ సంఘటనల సమయంలో విమాన ఆలస్యం, ట్రిప్ రద్దు అనేది అత్యంత సాధారణ క్లెయిమ్‌లుగా ఉంటాయి. ఇలాంటి సంఘటనలు ప్రయాణ ప్రణాళికలను నేరుగా దెబ్బతీస్తాయి. అలాగే పేర్కొన్న కనీస సమయాన్ని మించిపోతే బీమా క్లెయిమ్ చేసుకోవచ్చు. ముఖ్యంగా పాలసీదారుడు విదేశాల్లో ఉన్నప్పుడు నష్టం జరిగితే ప్రయాణ అంతరాయాలను కవర్ చేయడమే కాకుండా భారతదేశంలో కూడా బీమా క్లెయిమ్ అయ్యేలా రక్షణ కల్పించే పాలసీలను ఎంచుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కరోనా మహమ్మారి తర్వాత వాతావరణ అంతరాయం మధ్య ప్రయాణికులు మరింత బలమైన బీమాను ఎంచుకుంటున్నారని నిపుణులు వివరిస్తున్నారు. చాలా మంది వైద్య ఖర్చులు, మోసం లేదా చివరి నిమిషంలో రద్దులను కవర్ చేయడానికి 2,50,000 డాలర్లు నుంచి 5,00,000 డాలర్ల వరకు అధిక మొత్తంలో బీమా ఉన్న పాలసీలను ఇష్టపడుతున్నారని పేర్కొంటున్నారు.

# ప్రయాణికులకు అలర్ట్ ఐఆర్‌సీటీసీ కీలక నిర్ణయం

# ఇలా చేయకపోతే తత్కాల్ టికెట్స్ బుక్ చేయలేరు



నాన్-ఏసీ కేటగిరీలో మే 24 నుండి జూన్ 2 వరకు ప్రతిరోజూ సగటున 1,18,567 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్ అయినట్లు రైల్వేలు తెలిపాయి. వాటిలో 4,724 టిక్కెట్లు, అంటే మొత్తం టిక్కెట్లలో 4%. మొదటి నిమిషంలోనే బుకింగ్ జరిగాయి. రెండవ నిమిషంలో 20,786 టిక్కెట్లు సాధారణంగా రైలు ప్రయాణం చేయాలంటే ముందుగా టికెట్స్ బుక్ చేసుకుంటాము. అలాగే ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో లేదా టికెట్ బుకింగ్ లేని సమయంలో తత్కాల్ టికెట్ల కోసం ప్రయత్నం చేస్తుంటారు. ఈతత్కాల్ టికెట్ బుకింగ్ కోసం రైల్వేలు త్వరలో ఈ-ఆధార్ వెరిఫికేషన్ పనిని ప్రారంభించబోతున్నాయి. దీని ద్వారా నిజమైన ప్రయాణికులు అవసరమైన సమయంలో కన్ఫర్మ్ చేసిన టిక్కెట్లను పొందవచ్చు. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ టిట్ చేశారు. తత్కాల్ టికెట్ బుకింగ్ మొదటి 10 నిమిషాల్లో ఆధార్‌తో అనుసంధానించబడిన టిక్కెట్లను బుక్ చేసుకునే వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు రైల్వేలు కూడా తెలిపాయి. తత్కాల్ విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లో అధీకృత ఏజెంట్లు కూడా సిస్టమ్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి అనుమతించరు. అటువంటి పరిస్థితిలో ఆధార్‌తో అనుసంధానించిన అకౌంట్లు ఉన్న వ్యక్తులు టిక్కెట్లను బుక్ చేసుకోవడంలో మరింత సౌలభ్యాన్ని కలిగి ఉంటారని రైల్వే ప్రకటన తెలిపింది. ఆటోమేటెడ్ సాధనాలను ఉపయోగించి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకునే టికెట్ ఏజెంట్లపై రైల్వేలు ప్రచారం ప్రారంభించాయని మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు . దీని కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తున్నారు. ఇటీవల జరిగిన ఖాతాల దర్యాప్తులో 20 లక్షల ఇతర ఖాతాలు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని రైల్వేలు చెబుతున్నాయి. వారి ఆధార్, ఇతర పత్రాలను తనిఖీ చేస్తున్నారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌లో 13 కోట్లకు పైగా క్రియాశీల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. వీటిలో ఆధార్‌తో లింక్ చేయబడిన ఖాతాల సంఖ్య 1.2 కోట్లు.


**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

ఇప్పుడు ఆధార్‌తో ప్రామాణీకరించని ఈ 11 కోట్ల 80 లక్షల ఖాతాలన్నింటిపై ప్రత్యేక దర్యాప్తు చేయాలని నిర్ణయించింది. అనుమానాస్పదంగా కనిపించే అన్ని ఖాతాలను బ్లాక్ చేస్తారు. తత్కాల్, ప్రీమియం తత్కాల్ సేవల కింద నిజమైన ప్రయాణికులకు మాత్రమే టిక్కెట్లు లభించేలా రైల్వేలు ప్రయత్నిస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో తత్కాల్ బుకింగ్ మొదటి 10 నిమిషాల్లో తమ ఖాతాలను ఆధార్‌తో లింక్ చేసే ఖాతాదారులకు ప్రాధాన్యత లభిస్తుంది.

### తత్కాల్ టికెట్లకు ఎంత డిమాండ్ ఉంది?

ప్రతిరోజూ దాదాపు 2.25 లక్షల మంది ప్రయాణికులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల నుండి తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. మే 24 నుండి జూన్ 2 వరకు ఆన్‌లైన్ తత్కాల్ టికెట్ బుకింగ్ సరళిని విశ్లేషించారు. %ూజ% క్లాస్‌లో మొత్తం సగటున 1,08,000 టిక్కెట్లలో మొదటి నిమిషంలో 5615 టిక్కెట్లు మాత్రమే బుక్ అయినట్లు తేలింది. విండో తెరిచిన రెండవ నిమిషంలో 22,827 టిక్కెట్లు బుక్ అయ్యాయి. %ూజ% పోలీస్ క్లాస్ విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో సగటున 67,159 టిక్కెట్లు బుక్ అయ్యాయి. ఇది ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో బుక్ చేయబడిన మొత్తం టిక్కెట్లలో 62.5%. ఏసీ క్లాస్ విండో తెరిచిన మొదటి గంటలోనే 92,861 టిక్కెట్లు బుక్ అయ్యాయి. ఇది ఏసీ క్లాస్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న మొత్తం టిక్కెట్లలో 86% ఉన్నాయి. అలాగే 4.7% టిక్కెట్లు విండో తెరిచిన మొదటి గంట నుండి 4వ గంట మధ్య బుక్ అయ్యాయి. 6.2% టిక్కెట్లు నాల్గవ గంట నుండి పదవ గంట మధ్య అమ్ముడయ్యాయి. మిగిలిన 3.01% టిక్కెట్లు విండో తెరిచిన 10 గంటల తర్వాత బుక్ అయ్యాయి. నాన్-ఏసీ కేటగిరీలో మే 24 నుండి జూన్ 2 వరకు ప్రతిరోజూ సగటున 1,18,567 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్ అయినట్లు రైల్వేలు తెలిపాయి. వాటిలో 4,724 టిక్కెట్లు, అంటే మొత్తం టిక్కెట్లలో 4%. మొదటి నిమిషంలోనే బుకింగ్ జరిగాయి. రెండవ నిమిషంలో 20,786 టిక్కెట్లు. అంటే మొత్తం టిక్కెట్లలో 17.5% అమ్ముడయ్యాయి. విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లోనే 66.4% టిక్కెట్లు అమ్ముడయ్యాయి.

# ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. ఇక అర్ధరాత్రి ఆన్‌లైన్ గేమింగ్ ఆడలేరు!



పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన మద్రాస్ హైకోర్టు.. ప్రైవసీ హక్కు సంపూర్ణమైనది కాదని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. ఖాళీ సమయాల్లో లాగిన్‌ను నిషేధించడం తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. ఈ సమయం సాధారణంగా నిద్ర.. గత కొన్ని సంవత్సరాలుగా ఆన్‌లైన్ గేమింగ్ దేశంలో బాగా ప్రాచుర్యం పొందింది. కానీ తమిళనాడులో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడటం కష్టంగా మారింది. ఇప్పుడు గేమర్‌లు అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు గేమ్‌లోకి లాగిన్ అవ్వలేరు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమర్‌లను కఠినంగా నియంత్రించడానికి కొత్త చట్టాన్ని రూపొందించింది. దీని కోసం ప్రభుత్వం రాష్ట్రంలో తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ నిబంధనలు, 2025ని అమలు చేసింది. దీని కింద గేమర్‌లు అర్ధరాత్రి ఆన్‌లైన్ గేమ్‌లు ఆడలేరు. మద్రాస్ హైకోర్టు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. ఆటలో డబ్బు సంపాదించడానికి రుణాలు తీసుకొని కూడా ప్రజలు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడతారు. దీని దుష్ప్రభావం ఏమిటంటే గేమర్‌లు అప్పుల ఉచ్చులో చిక్కుకుంటారు. అలాగే, ఆధార్ ఆధారిత ధృవీకరణ చేయించుకోవడం తప్పనిసరి. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యపై మద్రాస్ హైకోర్టు స్పందించింది. ఏ చర్యలు తీసుకున్నారో, భారతదేశంలో గేమింగ్ పరిశ్రమ ఎంత పెద్దదో తమకు తెలియజేయాలని పేర్కొంది.

**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

ఖాళీ సమయాల్లో ఆన్‌లైన్ ఆటలపై నిషేధం!

తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్‌లపై విధించిన నిబంధనలను మద్రాస్ హైకోర్టు ధృవీకరించింది. ప్రభుత్వం అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు అలాంటి గేమ్‌లను నిషేధించింది. దీని అర్థం ఇప్పుడు గేమర్‌లు ఖాళీ సమయాల్లో ఆన్‌లైన్ గేమ్‌లను ఆడలేరు. దీనితో పాటు, గేమర్‌లు ఇప్పుడు గేమ్స్ ఆడటానికి ఆధార్ ఆధారిత %ఖ్జ% ధృవీకరణ చేయవలసి ఉంటుంది.

### పిటిషనర్ వైపు

తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ నిబంధనలు, 2025 ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా, గోప్యతకు విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. ఐటీ చట్టం కిందకు వచ్చే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్టాలు చేయలేదని ఆయన అన్నారు. ఈ హక్కు కేంద్రానికి ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆమోదించిన ఇతర పత్రాలతో కూడా ధృవీకరణ సాధ్యమే కాబట్టి %ఖ్జ% కోసం ఆధార్ తప్పనిసరి చేయడం కూడా అన్యాయని పేర్కొన్నారు.

### కోర్టు ఏం చెప్పింది?

పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన మద్రాస్ హైకోర్టు.. ప్రైవసీ హక్కు సంపూర్ణమైనది కాదని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. ఖాళీ సమయాల్లో లాగిన్‌ను నిషేధించడం తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. ఈ సమయం సాధారణంగా నిద్ర, మానసిక విశ్రాంతి అవసరం. ఈ సమయంలో గేమింగ్‌ను అనుమతించడం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ నియమం రాష్ట్ర పరిధిలో ఉందని వ్యాఖ్యానించింది.

### ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ విలువ రూ.30,747 కోట్లు:

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో ఆన్‌లైన్ గేమింగ్ రంగం 2029 నాటికి రెట్టింపు అయి రూ.75,000 కోట్లకు చేరుకుంటుంది. ఇది ప్రధానంగా రియల్ మనీ గేమ్‌ల ఆధిపత్యంలో ఉంటుంది. శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2024లో భారతదేశ ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్ ఆదాయం రూ.30,747 కోట్లుగా ఉంటుందని, ఇందులో రియల్ మనీ గేమింగ్ విభాగం దాదాపు 86% వాటాను కలిగి ఉంటుందని పేర్కొంది.

# ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!



తన వీసా అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు రూపానీ ఈ అనుభవాన్ని పంచుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఎంబసీలో లాకర్ లేదా ఆప్షన్ అందుబాటులో లేనందున బ్యాగ్‌ను లోపలికి తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన లింక్డ్ఇన్‌లో రాశారు. అప్పుడు ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న ఒక ఆటో డ్రైవర్ స్మార్ట్ స్ట్రీట్ బిజినెస్ అంటే ఇదేనేమో.. ప్రపంచంలో పరిస్థితుల ముందు కుప్పకూలిపోయే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అయితే పరిస్థితులకు బానిసలుగా మారని, తమకంటూ కొత్త మార్గాన్ని ఏర్పరచుకోని వ్యక్తులు కొందరు ఉన్నారు. నేటి కాలంలో ఉద్యోగాల కోసం చాలా పోటీ ఉంది. ఒక వైపు, వంటి సంస్థల నుండి చదువుకున్న వారు మంచి ప్యాకేజీ కోసం తిరుగుతున్నప్పుడు, ముంబైకి చెందిన ఒక ఆటో డ్రైవర్ నెలకు 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు. ఎలాంటి కష్టపడకుండానే సంపాదిస్తున్నాడు. అతను చాలా సులభమైన సూత్రాన్ని పాటిస్తున్నాడు. అదేంటో తెలుసుకుందాం.

### ఆటో నడపకుండానే లక్షల సంపాదన

ముంబైకి చెందిన ఈ ఆటో డ్రైవర్ నెలకు 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు, అది కూడా ఆటో నడపకుండానే. చార్టర్డ్ అకౌంటెంట్లు, పెద్ద ఇంజనీర్లు కూడా ఇంత ఆదాయం సంపాదించలేరు. ఈ ఆటో డ్రైవర్ ఎటువంటి యాప్‌ను ఉపయోగించడు లేదా నిధులు లేదా సాంకేతిక పరిజ్ఞానం సహాయం తీసుకోడు. ప్రతిరోజూ అతను ముంబైలోని అమెరికన్ ఎంబసీ ముందు తన ఆటోను పార్క్ చేసి, అక్కడ ప్రజలు తమ బ్యాగులను ఉంచుకుంటున్నాడు. ఇది అతనికి ఆదాయాన్ని సంపాదిస్తుంది. లెన్స్‌కార్ట్ నాయకుడు రాహుల్ రూపానీ లింక్డ్ఇన్‌లో పోస్ట్ చేయడం ద్వారా ఈ సమాచారాన్ని పంచుకున్నారు.

**ఇక ఈ ఫోన్‌లలో యూట్యూబ్ పని చేయదు.. మీ మొబైల్ కూడా ఉందా?**

**ఆదాయం ఇలా వస్తుంది**

తన వీసా అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు రూపానీ ఈ అనుభవాన్ని పంచుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఎంబసీలో లాకర్ లేదా ఆప్షన్ అందుబాటులో లేనందున బ్యాగ్‌ను లోపలికి తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన లింక్డ్ఇన్‌లో రాశారు. అప్పుడు ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న ఒక ఆటో డ్రైవర్ ఒక సరళమైన పరిష్కారాన్ని సూచించాడు. అతను, “సార్, నాకు బ్యాగ్ ఇవ్వండి. నేను దానిని సురక్షితంగా ఉంచుతాను, ఇది నా రోజువారీ ఛార్జీ. ఛార్జీ రూ. 1000” అని అన్నాడు. డ్రైవర్ ప్రతిరోజూ తన ఆటోను రాయబార కార్యాలయం వెలుపల పార్క్ చేసి, ఒక్కో కస్టమర్‌కు రూ.1000కి బ్యాగులు ఉంచుకునే సౌకర్యాన్ని కల్పిస్తాడని రూపానీ చెప్పారు. అతనికి రోజుకు 20 నుండి 30 మంది కస్టమర్లు ఉంటే, అతను రూ.20,000 నుండి 30,000 వరకు సంపాదిస్తాడు. అంటే నెలలో మొత్తం 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తాడు, అది కూడా ఆటో నడపకుండానే.

### తెలివైన మార్గం:

తన ఆటోలో చట్టబద్ధంగా 30 సంచులను ఉంచుకోలేనందున, లాకర్ స్థలం ఉన్న స్థానిక పోలీసు అధికారితో భాగస్వామ్యం కుదుర్చుకున్నానని రూపానీ చెప్పారు. సంచులను అక్కడ సురక్షితంగా మరియు చట్టబద్ధంగా నిల్వ చేస్తారు. ఆటో కేవలం ఒక గరాటులా పనిచేస్తుంది.

# ఏజ్ ఫ్రాడ్‌కు చెక్.. ఇకపై అండర్-16 క్రికెటర్లకు 'సెకండ్ బోన్' టెస్టు..!




క్రికెట్ అనే కాదు పలు ఆటల్లో కొందరు ఆటగాళ్ల వయసుపై వివాదాలు తలెత్తడం చూశాం. ఐపీఎల్ 18 వ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ కూడా ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు ఎదుర్కొన్నాడు. అంతేకాదు అండర్ -16 ఆటగాళ్లను తదుపరి సీజన్‌లో వయసు పైబడిందనే కారణంతో అనుమతించడం లేదు. దాంతో, ఈ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై జూనియర్ స్థాయిలో ఏ క్రికెటర్ కూడా వయసును కప్పిపుచ్చకుండా వైద్యపరీక్షలను కఠినతరం చేసింది. ఇప్పటివరకూ 14-16 ఏళ్ల అబ్బాయిలకే బోన్ టెస్ట్ జరిపేవారు. ఈ పరీక్షలో నిర్దారణ అయిన వయసుకు ఒక ఏడాదిని కలిపేవారు. అంటే.. ఉదహారణకు ఒక ఆటగాడి వయసు 14.3 సంవత్సరాలు అనుకోండి.. బీసీసీఐ ప్రకారం అతడికి 15.3 సంవత్సరాలు ఉన్నట్టుగా పరిగణిస్తారు. దీన్నే మ్యాథమేటికల్ ఏజ్ అని పిలుస్తారు.

### ఎంపిక సమయంలో

జూనియర్ స్థాయిలో ఆటగాళ్ల ఎంపిక సమయంలో బోన్ టెస్టు చేస్తారు. ఈ పరీక్షలో వారి వయసును పక్కాగా లెక్కించడం సాధ్యమవుతుంది. అయితే..ఈ ఏడాది అండర్ -16 టీమ్‌లో ఆడిన వాళ్లు తదుపరి సీజన్ సమయానికి వయసు 17క చేరడంతో అనర్హతకు గురవుతున్నారు. అందుకు.. ఇకపై వీళ్లకు సెకండ్ బోన్ టెస్టు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ టెస్టను 16 ఏళ్లున్న అబ్బాయిలకు, 15 ఏళ్లున్న అమ్మాయిలకు నిర్వహిస్తామని తెలిపింది.

### వైభవ్ సూర్యవంశీ

ఎముకల సాంద్రత, పరిమాణం వంటివి నిర్దేశించిన పరిమాణం కంటే ఎక్కువ ఉంటే వాళ్లను పక్కనపెట్టాలని బోర్డు సెలెక్టర్లకు సూచించనుంది. అందుకే కానీ, దాంతో, భవిష్యత్‌లో ఏజ్ ఫ్రాడ్ అనే విషయమే తెరపైకి రాదని బీసీసీఐ భావిస్తోంది. తద్వారా అండర్ -16 ఆటగాళ్లకు రెండోసారి బోన్ టెస్ట్ చేయడం ద్వారా వాళ్ల వయసును తెలుసుకొని.. టోర్నీలో ఆడేందుకు అవకాశం కల్పించనుంది. మామూలుగా ప్రతిసారి దేశవాళీ సీజన్ ప్రారంభం ముందు అందరికీ ఎక్స్- రే ద్వారా ఏజ్ టెస్టు నిర్వహిస్తారు. ప్రతి రాష్ట్రం నుంచి 40-50 మంది అబ్బాయిలకు, 20-25 మంది అమ్మాయిలకు ఈ టెస్టు నిర్వహిస్తారు.

## ఇంగ్లండ్ తో మొదటి టెస్ట్.. నల్లటి బ్యాండ్లతో బరిలోకి దిగిన టీమిండియా క్రికెటర్లు..



భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభమైంది. ఇరు జట్ల మధ్య శుక్రవారం (జూన్ 20)న ప్రారంభమైన మొదటి టెస్టులో టాస్ గెలిచిన ఇంగ్లాండ్, భారత్‌ను ముందుగా బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి మ్యాచ్ లీడ్స్‌లోని చారిత్రాత్మక హెడింగ్లీ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో యంగ్ ప్లేయర్ సుదర్శన్ తన టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టగా, మరో సీనియర్ ప్లేయర్ కరుణ్ నాయర్ కూడా 8 సంవత్సరాల తర్వాత ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చాడు. అయితే ఈ టెస్ట్ మ్యాచ్‌లో, రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి చేతి బ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పించడానికి రెండు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్‌లు ధరించారు. జాతీయ గీతానికి ముందు రెండు జట్లు రెండు నిమిషాల మౌనం పాటించాయి. జూన్ 12న, అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం 171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. ఈ ప్రమాదంలో 270 మందికి పైగా మరణించారు. జూన్ 12న మధ్యాహ్నం 1:38 గంటలకు ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. ఈ విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ప్రయాణీకులలో 169 మంది భారతీయులు, బ్రిటన్, పోర్చుగల్ మరియు కెనడా పౌరులు ఉన్నారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 270 మందికి పైగా ఈ ఘోర ప్రమాదంలో మరణించారు. దీనికి సంతాప సూచకంగానే ఇరు జట్ల ఆటగాళ్లు నల్లటి బ్యాండ్లు ధరించి మైదానంలోకి దిగారు.ద

## ధోని, విరాట్‌ల సరసన శుభ్మన్ గిల్.. సక్సెస్ ఫుల్ కెప్టెన్‌గా మారే ఛాన్స్.



రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత, శుభ్‌మన్ గిల్‌ను భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్‌గా నియమించారు. ఈసారి గిల్ నాయకత్వంలో, భారత జట్టు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ లేకుండా ఇంగ్లాండ్‌తో పోటీ పడనుంది. ఈ అనుభవజ్ఞులైన ఆటగాళ్లు జట్టులో లేకపోవడం కొత్త కెప్టెన్‌పై ఒత్తిడిని పెంచుతోంది. కానీ అతను దాని గురించి పెద్దగా ఆందోళన చెందడం లేదు. అతను యువ ఆటగాళ్లపై పూర్తి నమ్మకం కలిగి ఉన్నాడు. దీంతో పాటు మరొక యాదృచ్ఛికం ఉంది. దాని కారణంగా గిల్ విజయవంతమైన కెప్టెన్‌గా మారగలడు. ఇది గతంలో మహేంద్ర సింగ్ ధోని, విరాట్ కోహ్లీ విషయంలో జరిగింది. ఇప్పుడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ విషయంలో కూడా అదే యాదృచ్ఛికం జరగబోతోంది.

### ఆ యాదృచ్ఛికం ఏమిటంటే?

2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ ద్వారా అరంగేట్రం చేసిన శుభగన్ గిల్ ఇప్పటివరకు టీం ఇండియా తరపున 32 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. తన కెరీర్‌లో 33వ మ్యాచ్‌లో అతను టీం ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. అంతకుముందు, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ 32 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత 33వ మ్యాచ్‌లో కూడా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. నేడు వారిద్దరూ భారత జట్టుకు అత్యంత విజయవంతమైన కెప్టెన్ల జాబితాలో చేరారు. ఇప్పుడు ఈ యాదృచ్ఛికం శుభ్‌మన్ గిల్ విషయంలో కూడా జరిగింది. అటువంటి పరిస్థితిలో, అతను విజయవంతమైన కెప్టెన్‌గా కూడా మారగలడు. కానీ, ఇందుకోసం ఆటగాళ్లను బాగా రాణించేలా ప్రేరేపించాల్సి ఉంటుంది. దీంతో పాటు, అతను స్వయంగా బ్యాట్‌తో భారీగా పరుగులు సాధించాల్సి ఉంటుంది. శుభ్‌మన్ గిల్ 32 టెస్ట్ మ్యాచ్‌ల్లో 35.05 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గతంలో, విరాట్ కోహ్లీ, మహేంద్ర సింగ్ ధోని నాయకత్వంలో టీం ఇండియా అద్భుతంగా రాణించింది.

### కెప్టెన్‌గా ధోని, విరాట్ ప్రదర్శన ఎలా ఉంది?

భారత జట్టులో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరైన మహేంద్ర సింగ్ ధోని, విరాట్ కోహ్లీ 32 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత జట్టును నడిపించారు. ఆ తర్వాత మహేంద్ర సింగ్ ధోని 60 టెస్ట్ మ్యాచ్‌లలో జట్టును నడిపించారు. అందులో జట్టు 27 గెలిచి 18 ఓడిపోయింది. 15 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. విరాట్ కోహ్లీ 68 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. వాటిలో 40 మ్యాచ్‌లలో అతను గెలిచాడు. 17 మ్యాచ్‌లలో అతను ఓటమి పాలైతే, 11 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. శుభ్‌మాన్ గిల్ తన కెప్టెన్సీలో టీమ్ ఇండియాను ఎంతవరకు ముందుకు తీసుకెళ్తాడో చూడాలి.

# స్పోర్ట్స్ న్యూస్

## ఇంగ్లాండ్, భారత్.. తొలి టెస్టు మ్యాచ్ లైవ్ అప్‌డేట్స్

ఇంగ్లాండ్, భారత్ మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇవాళ తొలి మ్యాచ్ ప్రారంభమైంది. మ్యాచ్ లైవ్ అప్‌డేట్స్ మీకోసం.. 20 ఓవర్లు.. వరుసగా రెండు ఫోర్లు బాదిన కేఎల్ రాహుల్ గత ఐదు ఓవర్లలో 16 పరుగులు వచ్చాయి. బెన్ స్టోక్స్ వేసిన 16వ ఓవర్ మెయిడిన్ కాగా.. జోష్ టంగ్ వేసిన తర్వాతి ఓవర్‌లో రెండు సింగిల్స్ 18, 19 ఓవర్లలో కలిపి నాలుగు రన్స్ వచ్చాయి. స్టోక్స్ వేసిన 20 ఓవర్‌లో 10 పరుగులు రాగా.. మొదటి రెండు బంతులను కేఎల్ రాహుల్ బౌండరీకి పంపాడు. 20 ఓవర్లకు స్కోరు 68/0. యశస్వి జైస్వాల్ (31), కేఎల్ రాహుల్ (34) పరుగులతో ఉన్నారు. 16:40(%×రూ) జుచీ+ జం ×చీణ%: 15 ఓవర్లు.. 50 దాటిన టీమ్ఇండియా స్కోరు టీమ్ఇండియా ఓపెనర్లు నిలకడగా బౌండరీలు రాబడుతున్నారు. గత ఐదు ఓవర్లలో 25 పరుగులు రాగా.. ఇందులో ఐదు ఫోర్లు ఉన్నాయి. కేఎల్ రాహుల్ (23) మూడు ఫోర్లు, యశస్వి జైస్వాల్ (28) రెండు బౌండరీలు సాధించారు. 15 ఓవర్లకు స్కోరు 52/0. 15 ఓవర్లు.. 50 దాటిన టీమ్ఇండియా స్కోరు తొలి ఇన్నింగ్స్.. 10 ఓవర్లు పూర్తి.. భారత్ స్కోరు 27/0 ˇత నాలుగు ఓవర్లలో భారత్ నాలుగు పరుగులే రాబట్టింది. బ్రైడన్ కార్స్, క్రిస్ వోక్స్ మెయిడిన్ ఓవర్లు వేశారు. ఓవర్లకు స్కోరు 27/0. యశస్వి జైస్వాల్ (19), కేఎల్ రాహుల్ (8) పరుగులతో ఉన్నారు. నిలకడగా ఆడుతున్న భారత ఓపెనర్లు టాస్ ఓడి భారత్ బ్యాటింగ్‌కు దిగగా ఓపెనర్లు నిలకడగా ఆడుతున్నారు. బ్రైడన్ కార్స్ వేసిన ఆరో ఓవర్‌లో యశస్వి జైస్వాల్ (19) రెండు ఫోర్లు బాదాడు. 6 ఓవర్లకు స్కోరు 23/0. కేఎల్ రాహుల్ (4) పరుగులతో ఉన్నాడు. భారత్ బ్యాటింగ్ ప్రారంభం కీజులోకి వచ్చిన యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బౌలింగ్ అటాక్ ప్రారంభించిన క్రిస్‌వోక్స్ భారత జట్టు: యశస్వి జైస్వాల్, కేఎల్



రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఇంగ్లండ్ జట్టు: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్సే, జోష్ టంగ్, షోయబ్ బషీర్ ాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు మరి కొద్ది నిముషాల్లో మ్యాచ్ ప్రారంభం కానుంది టెస్ట్ సిరీస్ భారత జట్టుదే: సచిన్ తెందుల్కర్ ఇంటర్నెట్ డెస్క్: మరికొన్ని గంటల్లోనే ఇంగ్లాండ్- భారత్ మధ్య హెడింగ్లీ వేదికగా తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈనేపథ్యంలో సచిన్ తెందుల్కర్ (%ఝుఎష్ట్రఱఅ ఎవఅఎబశ్రీఞుతీ%) టీమ్ఇండియా (%ఓుఎ విజయంపై తన అంచనాలను వెల్లడించాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో భారతజట్టు ఈ టెస్ట్ సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పాడు. పూర్తి వార్త కోసం క్లిక్ చేయండి.

### అభిమన్యు ఈశ్వరన్‌కు తప్పకుండా అవకాశం ఇవ్వాలి: మహ్మద్ కైఫ్

ఇంటర్నెట్ డెస్క్: లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో మరికొన్ని గంటల్లో ఇంగ్లండ్- భారత్‌ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కాబోతోంది. టీమ్ఇండియా వైస్‌కెప్టెన్ రిషభ్‌పంత్ బ్యాటింగ్ ఆర్డర్‌లో తాను అయిదో, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానాల్లో ఆడతాడని ఇంతకుముందే చెప్పేశాడు. మరి కీలకమైన మూడో స్థానంలో ఎవరు ఆడతారనేది ఆసక్తిగా మారింది. గతంలో ఈ స్థానంలో ఆడటమెలాగో ఛతేశ్వర్ పుజారా రాహుల్ ద్రవిడ్ చూపించారు. ప్రస్తుతమున్న జట్టులో ఈ స్థానం కోసం అభిమన్యు ఈశ్వరన్ సాయి సుదర్శన్ పోటీపడుతున్నారు. పూర్తి వార్త కోసం క్లిక్ చేయండి.



### ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో కరుణ్ నాయర్.. బీసీసీఐ పోస్ట్‌తో క్లారిటీ..!

ఇంటర్నెట్ డెస్క్: మరికొన్ని గంటల్లోనే ఇంగ్లాండ్- టీమ్ఇండియా మధ్య టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. దాదాపు ఏడేళ్ల తర్వాత కరుణ్ నాయర్ తిరిగి భారత జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. అయితే, ఈ సిరీస్‌లో అతడికి ఆడే అవకాశాలున్నాయా? లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలోనే తాజాగా బీసీసీఐ చేసిన పోస్ట్‌తో కరుణ్ నాయర్ తుది జట్టులో ఉండటం ఖాయమనే సంకేతాలు కన్పిస్తున్నాయి. పూర్తి వార్త కోసం క్లిక్ చేయండి.

### తొలి టెస్ట్ మ్యాచ్‌కు వర్షం వల్ల అంతరాయం కలిగే అవకాశం

ఇంగ్లాండ్, భారత్ మధ్య ఈ రోజు (జూన్ 20) మధ్యాహ్నం 3:30 (భారత కాలమానం ప్రకారం) నుంచి లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా మొదటి టెస్ట్‌మ్యాచ్ జరగనుంది. రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు తమ రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభ్‌మన్ గిల్ టీమ్ఇండియాకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అయితే ఈ టెస్ట్ మ్యాచ్‌లో గిల్ సేన.. వాతావరణం రూపంలో మరో సవాలును ఎదుర్కొనబోతోంది. ఈ మ్యాచ్ జరిగే అయిదు రోజులూ ఆకాశం మేఘావృతమై ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పూర్తి వార్త కోసం క్లిక్ చేయండి

### శుభ్‌మన్.. సొంత నిర్ణయాలతో సాగిపో: సచిన్

భారత టెస్టు క్రికెట్ జట్టు సంధి దశలో ఉన్న సమయంలో శుభ్‌మన్ గిల్ పగ్గాలు చేపట్టాడని అతడికి కుదురుకోవడానికి సమయం ఇవ్వాలని దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందు ల్కర్ అన్నాడు. శుభ్‌మన్ ఎవరి మాటలు వినకుండా.. తన సొంత ప్రణాళికతో ముందుకు సాగాలని సలహా ఇచ్చాడు. శుభ్‌మన్ కెప్టెన్సీ, ఇంగ్లాండ్ పరిస్థితుల్లో బ్యాటర్లు ఎలా ఆడాలో.. జట్టు కూర్పు ఎలా ఉండాలో..తదితర విషయాల గురించి సచిన్ మాట్లాడాడు. ఆ వివరాలు అతడి మాటల్లోనే.. పూర్తి వార్త కోసం క్లిక్ చేయండి

### శుభ్‌మన్.. సొంత నిర్ణయాలతో సాగిపో: సచిన్ ఇకపై అండర్సన్, తెందుల్కర్ ట్రోఫీ

భారత్-ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ విజేతకు ఇచ్చే ట్రోఫీని ఇక నుంచి 'అండర్సన్-తెందుల్కర్ ట్రోఫీ'గా పిలుస్తారు. బీసీసీఐ-ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ఇప్పటికే ఈ విషయాన్ని ప్రకటించినా.. శుక్రవారం తొలి టెస్టు ఆరంభం కానున్న నేపథ్యంలో ఈ ట్రోఫీని గురువారం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దిగ్గజ క్రికెటర్లు సచిన్ తెందుల్కర్, జేమ్స్ అండర్సన్ పాల్గొన్నారు. ఇప్పటిదాకా ఇంగ్లాండ్‌లో జరిగే సిరీస్ విజేతకు పటౌడీ పేరుతో ట్రోఫీ ఇచ్చేవాళ్లు. ఈ రెండు జట్లు భారత్‌లో తలపడితే 'ఆంథోని డి మెల్లో' ట్రోఫీ ప్రదానం చేసేవాళ్లు. ఇటీవలే భారత్-ఇంగ్లాండ్ బోర్డులు పటౌడీ ట్రోఫీని రిటైర్ చేశాయి. పూర్తి వార్త కోసం క్లిక్ చేయండి

### ఓ కొత్త ప్రారంభం

రోహిత్ లేడు.. కోహ్లి లేడు. అశ్విన్ కూడా రిటైరయ్యాడు. కెప్టెనేమో కొత్త వాడు. ప్రతిభకు లోటు లేకపోయినా ప్రత్యర్థి జట్టుతో పోలిస్తే అనుభవమూ తక్కువే. ఆడబోతోంది ఎన్నో సవాళ్లను విసిరే ఇంగ్లాండ్‌లో. అక్కడ రికార్డేమీ గొప్పగా లేదు. మరి శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమ్ఇండియా ఆట ఎలా ఉండబోతోంది? ఇంగ్లాండ్‌లో పరిస్థితులకు నిలబడుతుందా? దూకుడుగా ఆడే ప్రత్యర్థిని ఎలా కట్టడి చేస్తుంది? ప్రతికూలతలన్నింటినీ అధిగమించి.. సత్తా చాటుతుందా? ఈ ప్రశ్నలకు జవాబులు దొరకడం మొదలయ్యేది నేడే. ఇంకొన్ని గంటల్లో మొదటి టెస్టు ఆరంభం కానుంది. అభిమానుల ఆసక్తంతా తనపైనే ఉండగా భారత జట్టు ఇంగ్లిష్ పరీక్ష ఎలా రాస్తుందో! పూర్తి కథనం కోసం క్లిక్ చేయండి

### ఇంగ్లాండ్, భారత్ టెస్టు సిరీస్ షెడ్యూల్ వివరాలు.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?



ఇంగ్లాండ్‌తో 5 టెస్టుల సిరీస్ కోసం భారత్ సిద్ధమవుతోంది. ఈ నెల 20 నుంచి మ్యాచ్‌లు మొదలవుతాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్‌ల షెడ్యూల్, ఇరుజట్ల వివరాలు, స్ట్రీమింగ్ డిటైల్స్ కోసం క్లిక్ చేయండి

### భారత్‌తో టెస్టు సిరీస్.. సచిన్, కోహ్లీ రికార్డులను జో రూట్ బ్రేక్ చేసే ఛాన్స్!

ఇంగ్లాండ్, భారత్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ సమరానికి సమయం ఆసన్నమైంది. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభంకానుంది. ఇటీవల కాలంలో టెస్టుల్లో అదరగొడుతున్న జో రూట్‌పై ఇంగ్లాండ్ భారీ అంచనాలు పెట్టుకుంది. ఇప్పటికే సుదీర్ఘ ఫార్మాట్‌లో ఎన్నో ఘనతలు అందుకున్న రూట్.. భారత్‌తో జరిగే సిరీస్‌లో సచిన్ తెందూల్కర్, విరాట్ కోహ్లీ పేరిట ఉన్న పలు రికార్డులను బ్రేక్ చేసే అవకాశముంది.

## నాడు ధోనీ, నేడు గిల్- కెప్టెన్సీ విషయంలో ఇద్దరి పరిస్థితి ఒకటే!



భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ - గిల్?పై భారీ అంచనాలు

భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ జూన్ 20న ప్రారంభం కానుంది. ఈ సిరీస్?లో ప్రత్యర్థి ఇంగ్లాండ్?తో టీమ్ఇండియా ఐదు మ్యాచ్?లు ఆడనుంది. అయితే సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడంతో యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్? టీమ్?ఇండియా పగ్గాలు అందుకున్నాడు. దీంతో సీనియర్లు, జూనియర్లతో ఉన్న జట్టును గిల్ ఎలా బ్యాలెన్స్ చేస్తాడని ఆసక్తిగా నెలకొంది. ఈ క్రమంలోనే అప్పట్లో మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఎదురైన పరిస్థితి ఇప్పుడు గిల్? ముంగిట ఉన్నట్లు కనిపిస్తోంది. అదేంటో తెలుసా?

### అప్పుడు ధోనీ- ఇప్పుడు గిల్

అప్పట్లో ధోనీ కూడా అచ్చం ఇలాంటి పరిస్థితుల్లోనే టీమ్ఇండియా సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. 2007లో ధోనీ టీమ్ఇండియాకు కెప్టెన్ అయ్యాడు. అప్పట్లో జట్టులో ఉన్న కొంతమంది సీనియర్లను కాదని, సెలక్టర్లు ధోనీని భారత జట్టుకు సారథిగా నియమించారు. ఆ తర్వాత మహీ కెప్టెన్సీలో అందనంత ఎత్తుకు ఎదిగాడు. టీమ్ఇండియా మూడు ఐసీసీ టైటిళ్లు అందించిన ఏకైక కెప్టెన్?గా నిలిచాడు. ఇప్పుడు గిల్ కూడా కఠిన పరిస్థితుల మధ్యే కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్నాడు. ప్రస్తుత జట్టులో కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా లాంటి సీనియర్లు ఉన్నప్పటికీ జట్టు భవిష్యత్ అవసరాల దృష్ట్యా గిల్ కెప్టెన్ అయ్యాడు. దీంతో గిల్?పై అనేక అంచనాలు నెలకొన్నాయి. అలా నాడు ధోనీ, నేడు గిల్ దాదాపు ఒకే పరిస్థితుల్లో టీమ్ఇండియా కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించారు. చూడాలి మరి కెప్టెన్సీలో గిల్ మార్క్ ఏ మేర ఉంటుందో?

### ఆ బాధ్యత భారం కానే కాదు!

గిల్ బ్యాటింగ్ చేసే సమయంలో కెప్టెన్సీ భారం తనపై పడకుండా చూసుకుంటాడని ఇంగ్లాండ్ దిగ్గజం జో రూట్ అన్నాడు. 'క్రీజులో ఉన్నప్పుడు గిల్ బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి పెడతాడు. ఆ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తాడు. బ్యాటర్‌గా రాణిస్తూనే, కెప్టెన్‌గా టీమ్?ను ముందుకు నడిపిస్తాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నైపుణ్యాలు ఒక్కటైతే శుభ్‌మన్ గిల్' అని గిల్? టాలెంట్?ను రూట్ కొనియాడాడు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com